

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
12 పేజీలు శనివారం 18 నవంబర్ 2023 www.navatelangana.com

ప్రచార హోరు.. నేతల జోరు



- ప్రజా ఆశీర్వాద సభకు సీఎం, రోడ్ షోలో పాల్గొనున్న కేటీఆర్
- నేడు మిర్యాలగూడకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు విజయన్ రాఘవన్ రాక
- నల్గొండ లో అమిత్ షా సభ
- 26,27న నల్లగొండ, యాదాద్రిలో సీతారాం ఏచూరి, 28న కోదాడ, హుజూర్‌నగర్‌లో బృందాకారత్ పర్యటన
- రాహుల్, ప్రియాంక, డీకే శివకుమార్ల పర్యటనకు ప్లాన్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు గడువు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. పోలింగ్‌కు ఇంకా 12 రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు అగ్రనేతలను పిలిపించుకొని కార్యక్రమాలను ఫిక్స్ చేస్తున్నారు. ప్రచారంలో వెనుక పడకుండా ముందస్తు ప్లాన్ గా ఆయా నియోజకవర్గాల్లో కార్నర్ మీటింగ్, బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అభ్యర్థులు విస్తృత ప్రచారం చేయడంతో ప్రచారం తార స్థాయికి చేరుకుంది. ఇప్పటికే ఆయా పార్టీల అభ్యర్థులు గ్రామ గ్రామాన వాడవాడన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో సభలు సమావేశాలు నిర్వహిస్తూ ప్రచారం చేస్తున్నారు. కుల సంఘాలు, యువకులతో ప్రత్యేక సమావేశాలు జరిపి ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా రెండు నెలల క్రితమే బీఆర్ఎస్ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు దీంతో అభ్యర్థులు ఆయా నియోజకవర్గాలలో ఇప్పటికి రెండుసార్లు ప్రచారాన్ని పూర్తి చేశారు. అధినాయకుని బహిరంగ సభ నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో పెండింగ్ ఉన్నాయి. దీంతో ఆ నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభ పేరుతో పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే 10 నియోజకవర్గాలు బహిరంగ సభ పూర్తి చేసిన కేసీఆర్ అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను మిగతా 7లో...



కౌంటింగ్ రోజున లైవ్ కెమెరాల ఏర్పాటు

- 26 నాటికి పూర్తి చేయాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కౌంటింగ్ రోజున స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు నియోజక వర్గాలకు కేటాయించిన కౌంటింగ్ హాల్ లోపల, బయట అలాగే స్టాంగ్ రూమ్స్ బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ నందు డిసెంబర్ 3 న జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన చోట లైవ్ కెమెరాలు ఈ నెల 26 తేదీ నాటికి పూర్తి చేయాలని వచ్చే ప్రజా ప్రతినిధులు, పోలింగ్ ఏజెంట్లకు ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా లైవ్ కెమెరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు కౌంటింగ్ హాల్స్‌లో లోపల, బయట లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ రోజునహాల్ లో 14 టేబుల్స్, ఆర్ఓ టేబుల్ అలాగే ఏర్పాటు చేసే గ్యాలరీలో నాలుగు లైవ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా నిర్దేశించిన రూట్ నందు, అన్ని స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బయట లైవ్ కెమెరాలు అమార్చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈడీఎం గఫ్ఫార్, ఎలక్షన్ సెల్ డీటీ వేణు, ఎస్ఆర్ఎం ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎంజీయూలో వాలీబాల్ పోటీలు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

ఎంజీ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ఐసీటీ అండ్ ఐయూటీ వాలీబ్ జట్ల ఎంపికల్లో శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని కళాశాలల విద్యార్థులు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడ్డారు. వాలీబాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాల నుంచి విశేష స్పందన వచ్చింది. పోటీలను ఎంజియూ రిజిస్ట్రార్, ఓఎస్‌డీటు విసి ప్రొఫెసర్ అల్వాల రవి స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి ఉపేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంజియూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా జట్టు 12 ,పురుషుల జట్లు 12 వచ్చినట్టు వెల్లడించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన పోటీలలో విద్యార్థులు హోరాహోరీగా తలపడ్డారు. యూనివర్సిటీ స్థాయిలో ఐయూటీ ఎంపికైన క్రీడాకారులు ప్రతిభ చాటాలన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను వర్సిటీ ఐయుటి జట్టుకు ఎంపిక మిగతా 7లో..

రాజకీయాలను కలుషితం చేసిన పార్టీలను ఓడించండి

- నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపండి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-రామన్నపేట

రాజకీయాలను అన్ని రకాల కలుషితం చేసిన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీపీఐ(ఎం)కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొమ్మాయిగూడెం, సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం, బోగారం, ఇంద్రపాల నగరం, రామన్నపేట గ్రామాల్లో సీపీఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపాలని కోరారు. నిత్యం ప్రజల పక్షం నిలిచి, ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులను గెలిపిస్తే చట్ట సభల్లో కార్మిక, కర్షక, రైతాంగ, బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం గొంతేత్తుతారన్నారు. చట్టసభలు అర్థవంతంగా చర్చించలేకపోతున్నాయని, చర్చలు లేకుండానే అనేక బిల్లులు అసమగ్రంగా చట్టాలవుతున్నాయని విమర్శించారు. రాజకీయాలను వ్యాపారంగా మార్చి కలుషితం చేసిన ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. రామన్నపేట ప్రాంత రైతాంగానికి సాగునీరు కోసం అనేక దశాబ్దాలుగా పోరాటం జరుగుతున్న అనేక మంది పాలకులు మారుతున్న ఇప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా ఉందన్నారు. ధర్మారెడ్డి పల్లి, మిగతా 7లో...

నవతెలంగాణ
నల్లగొండ
శనివారం నవంబర్ 18, 2023 www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ కోమటిరెడ్డి రామిరెడ్డి, బాల నరసింహ స్వామి గుడి చైర్మన్ కాకులపు బోర్రారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ముబీన్, ఎండి మహీయుద్దీన్, బొబ్బిలి బుచ్చిరెడ్డి, చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిట్టా చంద్రకాంత్, ఎండి ముజీబ్, కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి, గంటా శ్రీనివాస్ రెడ్డి, రేముడల యాదయ్య పాల్గొన్నారు.

అసెంబ్లీ గేటు తాకలేని వ్యక్తి ముఖ్యమంత్రా ?

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కోమటిరెడ్డి ఓటమి భయంతోనే మత్తులో తూళుతున్నాడని అందుకే సీఎం అభ్యర్థి అంటూ ప్రచారం చేసుకుంటున్నారని, అసెంబ్లీ గేటు తాకలేని వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అవుతాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ మండలంలోని అన్నెపర్తి, బుద్దారం, అప్పాజీపేట, రంగారెడ్డి నగర్, దోమలపల్లి, నర్సింగ్ బట్ల, పాతూరు, రాములబండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఆడ బిడ్డ పెళ్లికి కట్నీప్ కూడా ఇవ్వనోళ్ళు.. మహిళా సంక్షేమం గురించి మాట్లాడుతుంటే దెయ్యాల వేదాలు వల్లించడం గుర్తొస్తున్నాయని అన్నారు. సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్, చెరుకు సుధాకర్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ మూడోసారి అధికారంలోకి రావాలంటే ఇక్కడ కంచర్ల భూపాల్ రెడ్డి గారే గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, మండల అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కొప్పోలు విమలమ్మ , కో ఆప్షన్ సభ్యులు రంజిత్, సర్పంచులు అరవింద్ రెడ్డి, బకరం యాదమ్మ వెంకన్న, పబ్బతిరెడ్డి రవీందర్ రెడ్డి, మామిళ్ళ సైదులు, బొల్లేటి ఉపేంద్ర చారి, చామకూరి తేజస్విని తిరుమలేష్, కారింగు సైదులు, సీనియర్ నాయకులు నారబోయిన భిక్షం, బకరం వెంకన్న, రాధిక లింగయ్య, డాక్టర్ చెరుకు సుహాన్, సాదక్ అలీ, తుమ్మల రాధా లింగస్వామి, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ పేదలకు ఉపాధి హామీని విస్తరించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి పట్టణ పేదలకు ఉపాధి హామీ పనులు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి సీపీఐ(ఎం) కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య తెలిపారు. శుక్రవారం 11వ వార్డు కతాల గూడెం, అర్బన్ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. నల్లగొండ నియోజకవర్గంలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించడం ద్వారా అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం తో పాటు రెండు పడక గదుల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, సలివోజు సైదాచారి, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు దండెంపల్లి మారయ్య, యాదయ్య, పర్వతం చంద్రబాబు,చింతల శోభన్, రామకృష్ణారెడ్డి , కట్ట అంజయ్య, కలమ్మ, సలివోజు సుజాత, శివమ్మ, రాములు, కర్నాటి శ్రీరంగం, శ్రీనివాస చారి, రాధాకృష్ణ, అంజనేయులు పాల్గొన్నారు.



యజమాని మృతి.. మనస్థాపంతో గుమస్తా ఆత్మహత్య !

నవతెలంగాణ-మిర్యాలగూడ

అనారోగ్యంతో యజమానిరాలు మృతి చెందడంతో మనస్థాపన గురైన యువకుడు అతను పనిచేసే షాపులో ఫ్యాన్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న గౌరు స్వాతి(40) భర్తతో కలిసి అక్కడే మహలక్ష్మి సూపర్ మార్కెట్ నడుపుకుంటూ జీవన సాగిస్తుంది.. పక్షం రోజుల క్రితం అనారోగ్యాల గురైన స్వాతి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. శుక్రవారం మృతదేహాన్ని ఇంటికి తెచ్చారు. శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చిన యువకుడు గుమస్తా సురేష్ కు షాపు తాళం చెవి ఇచ్చి షాప్ తెరిచి శుభ్రం చేయమని చెప్పారు. షాప్‌కు వెళ్లిన గుమస్తా షాపులోని చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి వెంకటగిరి సీఐ నరసింహారావు ఎస్సై కృష్ణయ్యలు సంఘటన చేరుకుని వివరాలు సేకరించారు.. వ్యక్తిగత, కుటుంబ కారణంగా ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.



బాలూ నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



నవతెలంగాణ-దేవరకొండ

పట్టణంలోని 1వ వార్డు కౌన్సిలర్ పొన్నబోయిన భూదేవి సైదులు తమ అనుచరులైన 3వందల కుటుంబాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ సమక్షంలో పార్టీలో చేరారు. శుక్రవారం బాలునాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న, కుమారుడు అభిలాష్ నాయక్ పట్టణంలోని 8వ వార్డులో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. 8వ వార్డ్ కౌన్సిలర్ నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ ఎర్ర రమణ కృష్ణ గౌడ్ 200 మందితో బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యూనుస్, మాజీ సర్పంచ్ పు న్న వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ వత్య దేవేందర్ నాయక్, రాష్ట్ర నాయకులు జ లా నర్సింహారెడ్డి, దూదిపాల వేణుధర్ రెడ్డి, కొర్ర రామ్ సింగ్ నాయక్, అమర్, ఆసిఫ్, ఉమర్, భాస్కర్, సీనియర్ న్యాయవాది గౌరీ శంకర్, ఎంపీటీసీ గౌతమి, కుమార్ నాయక్, ఇంతియాజ్, బాబురాం, హరి, మకట్ లాలు, లక్ష్మి దేవి పాల్గొన్నారు.

మిర్యాలగూడలో కాంగ్రెస్‌కు భారీషాక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ పీసీసీ కార్యదర్శి నియోజవర్గ ఇన్చార్జి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి ఫ్యాక్స్ ద్వారా పంపారు. ఈ విషయాన్ని శుక్రవారం అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానం మేరకు ఈనెల 18న శనివారం హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. గత 20 సంవత్సరాలుగా మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేస్తున్నానని 2018లో కాంగ్రెస్ టికెట్ ఇస్తామని చివరి వరకు ఆశ చూపి మోసం చేశారని ఆరోపించారు తనతో పాటు నియోజకవర్గంలో చెందిన కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున గులాబీ పార్టీలో చేరుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు నవీన్ రెడ్డి, ఇస్మాయిల్, ఖాదర్, కార్యకర్తలు ఉన్నారు.



కూసుకుంట్ల గెలుపునకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ



మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై శుక్రవారం మర్రిగూడ మండలం మేటిచందాపూరం గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు ఏరుకొండ లింగస్వామి, రాఘవేంద్ర, హమ్మద్, అక్రమ్, అజ్జు పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



అవకాశవాద పార్టీలను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్రజెండా అభ్యర్థులను గెలిపిస్తే చట్టసభలలో పేదల గురించి ప్రభుత్వం నిలదీస్తారన్నారు. బూర్జువా పార్టీల అభ్యర్థులను గెలిపిస్తే వారి సొంత అభివృద్ధి కాంట్రాక్టుల కోసమే చట్ట సభలను ఉపయోగించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు లేని చట్టసభలు ప్రజా సమస్యల పరిష్కార ప్రస్తావన రావడం లేదన్నారు. పేద ప్రజల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థులు రాజకీయాలను వ్యాపారంగా మార్చి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. డబ్బు సంస్థలతో వచ్చి పేదలను మోసగించేందుకు ప్రయత్నిస్తారని అలాంటి కుట్రను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ సుంకి మనమ్మ నాయకులు చిన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

గువ్వ గుయ్యిమనేలా ఫలితాలుండాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



ఈ నెల 30న జరిగే పోలింగ్లో కారు బటన్‌పై బటన్ నొక్కితే కాంగ్రెస్ వాళ్లకు డిసెంబర్ 3న విడుదల ఫలితాలను చూసి గువ్వ గుయ్యమనేలా తీర్పును ఇచ్చేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మునుగోడు నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సైదులు, రాజు, సందీప్, నర్సింహ, మహంకాళి నర్సింహ నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చల్లని రూపాయలకు గీతలు ఎక్కువ అన్న విధంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరు ఉన్నది అని అన్నారు. ఇంట్లో గెలువనోడు రచ్చకెళ్లినట్టు మునుగోడు నియోజకవర్గం లో బీజేపీకి అమ్ముడుపోయిన రాజగోపాల్ రెడ్డిని ఓడ కొడతామని నియోజకవర్గంలోని ప్రజలు చెప్పుంటే బయటి నియోజవర్గంలో ప్రచారం కు వెళ్లడంను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని హేళన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ,బిఆర్ఎస్ నియోజవర్గ నాయకులు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి, మండల నాయకులు అయితగోని విజయకుమార్, దుబ్బ రాజు, బీసం మల్లేష్, యాసరాని దినేష్, వెంకన్న, రాజు ఉన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణంలోని బీజేపీ యువమోర్చా పట్టణ అధ్యక్షులు పోలగోని గణేష్ ఆధ్వర్యంలో 300 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నేనా వత్ కిషన్ నాయక్, రమేష్ నాయక్, నీల రవికుమార్, గాజుల రాజేష్, పల్లె అశోక్, పుట్ట మురళి, తౌఫిక్ ఖాద్రి, ఇమ్రాన్, వేముల రాజు, శ్రీనివాస్, సతీష్, జానీ, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని, సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీని గెలిపించాలని ఆ పార్టీ పట్టణ నాయకులు కోరారు.శుక్రవారం సుందరయ్య నగర్‌లో మల్లులక్ష్మీని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వామపక్ష శాసన సభ్యులు ఉన్న సమయంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు.స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న మల్లు లక్ష్మీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తురక వీరయ్య, శీలం సాంబయ్య, చింతకాయల పర్వతాలు, పంగ కృష్ణ ,పంగ వెంకటి, బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర, కాలంగి మిన్నమ్మ శీలం సావిత్రి, తురకమట్టమ్మ, తురక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లిస్తాం

● కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ ఇళ్లు ఇస్తామని, హస్తానికి ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందామని కాంగ్రెస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి



రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అనాజిపురం, దోసపహడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, నాగులపాటి అన్నారం, బ్రిడ్జి అన్నారం గ్రామాలో్ల శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కోలాటాలతో స్వాగతం పలికారు.పచారంలో భాగంగా వివిధ పార్టీల కార్యకర్తలను పార్టీ జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి గజమాలతో సత్కరించారు. అనంతరం కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. పార్టీలో చేరిన వారిలో నారాయణకృష్ణారెడ్డి, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు నకిరేకంటి యోగి, దొంగరి నాగార్జున, గొర్ల కాపర్ల సంఘం నాయకులు సౌడయ్య, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సంధ్యారెడ్డి, టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పీన్నని కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోణం వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, విద్యాసాగర్, ఒగ్గు దేవయ్య, ఏపురి నగేష్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, బొమ్మకంటి కృష్ణ, ముత్తినేని శ్రీను, నకిరేకంటి వెంకన్న(కేకే), చెరుకు ఉపేందర్, నన్నేపంగ నాగరాజు, దేవయ్య, మీసాల ప్రశాంత్, నక్క శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పతి గెలుపు కోసం సతి ప్రచారం

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన సతీమణి గాదరి కమల శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కోసం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ మేరకు గడపగడప తిరుగుతూ మహిళలతో ముచ్చటిస్తూ బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే జరగనున్న అభివృద్ధి అమలు చేయనున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.తుంగతుర్తి నియోజకవర్గం గతంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉండేదని ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గాదరి గెలిచిన తర్వాత వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగా యన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మహిళలకు బొట్టు పెడుతూ ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించగా, మంగళ హారతులతో ఆడపడుచులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికా యుగంధర్‌రావు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,వెలుగుపల్లి ఎంపీటీసీ మట్టిపల్లి



కవితకుమార్, అనిత జనార్దన్, యాకునాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదించాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట నియోజకవర్గాని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన తెలంగాణ ప్రభుత్వాన్నిమంత్రి జగదీశ్‌రెడ్డిని నవంబర్ 30వ తేదీన.జరగబోయే ఎలక్షన్‌లో అధిక మెజారిటీతో గెలిపించాలని ఇమాంపేట గ్రామ సర్పంచ్ పాములఉపేందర్,ఎంపీటీసీ మామిడి కిరణ్ కోరారు.ఈవిషయమై శుక్రవారం ఇంటింటికి బీఆర్ఎస్ కరపత్రాలను, డోర్ పోస్టర్లను పంపిణీ చేసి మాట్లాడారు.60 ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నరేండ్లలో చేసి చూపించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని ముచ్చటగా మూడోసారి ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలో ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణం, మండలంలోనూ బీఆర్ఎస్ ప్రచారం రూపొందుకుంది.పట్టణంలో శుక్రవారం నాల్గో వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే సతీమణి శానంపూడి రజిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈసారి కూడా ఎన్నికలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఓటేసి మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌రాథ్‌రెడ్డి,బెల్లంకొండ అమర్,కౌన్సిలర్లు అట్లూరి మంజుల, దొంగరి మంగమ్మ కుంట ఉపేంద్ర, సైదులు, దొంతిరెడ్డి పద్మ చెవుల కవిత, గాబుల శ్రీను, గుర్రం రమ, మధులత, సైదులు ,త్రివేణి, శివ, విజయ తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి గెలుపు మరింత అభివృద్ధికి మలుపు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యేఅభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి గెలుపు మరింత అభివృద్ధికి నాంది పలుకుతుందని ఆ పార్టీ జిల్లా నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామ్మూర్తియాదవ్ అన్నారు. జగదీశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని 46వ వార్డులో అధ్యక్షులు ఆంగోతు బావుసింగ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.డోర్ స్టిక్కర్లను అతికించి ఓటును అభ్యర్థించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా జగ దీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి బ్రహ్మ రథం



పడుతున్నారన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా మెడికల్ కళాశాల, 2 ట్యాంక్ బండ్లు, రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మురికినీటి నుంచి విముక్తి కల్పించి స్వచ్ఛమైన కృష్ణాజలాలను అందించిన ఘనత దక్కిందన్నారు.ప్రజలు, మేధావులు ఒకటికి పదిసార్లు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఆంగోతు బావుసింగ్, నాయకులు మద్దూరి సుధాకర్, పెండెంవిజయ్, రంగారెడ్డి, రేపాలయాదగిరి, మేడిసాగర్, వెంకట్‌రెడ్డి, సంధ్య, రజిని విజయలక్ష్మి దేవేంద్రాచారి, పద్మ, సుందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాన్ని సందర్శించిన జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద్ గ్రామ సమీపంలోని ఐకేపీసెంటర్‌లోని



రైతులు, కార్మికులతో పాటు రైస్ మిల్లు కార్మికులను బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ శుక్రవారం కలిసి వాళ్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో సరైన వసతులు ఉన్నాయా..? లేవా..? అడిగి తెలుసుకున్నారు.ధాన్యం తీసుకొచ్చిన తర్వాత ఎన్ని రోజులకు కాంటాలు వేస్తున్నారు?సకాలంలో ఎకౌంట్లో డబ్బులు జమవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.రైస్ మిల్ కార్మికులతో మాట్లాడుతూ కార్మిక వ్యవస్థలో 90 శాతం మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారమేనన్నారు.మనకు న్యాయం జరగాలంటే బహుజనరాజ్యం రావాలన్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో కొండంత భరోసా

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్‌రెడ్డిని గెలిపించాలిన ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి చేతులు జోడించి వేడుకున్నారు. సూర్యాపేట మండలపరిధిలోని సోలిపేట గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.గతంలో ఎన్నడూ లేని విధంగా సూర్యాపేట నియోజకవర్గాన్ని రూ.వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఆయన్ను ముచ్చటగా మూడోసారి గెలిపించాలని కోరారు.జగదీశ్‌రెడ్డిని గెలిపిస్తే, అభివృద్ధిని గెలిపించి నట్టేనన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్



నాయకులు బీరవోలు శేఖర్‌రెడ్డి, తడకమల్ల శ్రీరంగం, చందగోపాల్, బండి ప్రతాప్‌రెడ్డి,పోతరాజు వెంకన్న, సంపతిసత్తయ్య, ఈదుల సైదులు,సూరం వెంకట్‌రెడ్డి,దామోదర్‌రెడ్డి, ముత్తారెడ్డి, కాటపల్లి శ్రీరాములు, బొడ్డు రవీందర్, సూరం ధర్మారెడ్డి,యువజన నాయకులు నర్ర పరమేష్, గోళ్ళ రమేష్ సాంబార్ చంద్రశేఖర్, పబ్బ ప్రేమ్ రాజ్, ఈదుల మధుసూదన్, తడకమళ్ళ శ్రీను,గోట్టిపర్తి చంద్రమౌళి, జానయ్య, తలారి నాగయ్య, ఉమ్మెంతుల కృష్ణారెడ్డి, తప్పెట్ల మహేష్, పల్స వెంకన్న, కృష్ణయ్య, లింగయ్య, శ్రీరాములు,శ్రవణ్ కుమార్, ఈదుల లింగయ్య, రమేష్,శ్రీకాంత్, వంగపల్లి ప్రవీణ్,బాదిని వీరయ్య,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ జెండాను అవమానపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-నూతనకల్

.పార్టీ జెండాను అవమానపరిచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ నరేష్ తెలిపారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన కుక్కల గణేష్ గురువారం బీఆర్ఎస్ పార్టీ జెండాను కాలితో తొక్కి అవమానపరచడంతో పాటు గ్రామంలో రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే విధంగా ప్రవర్తించడంతో అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు.గ్రామంలోని రాజకీయ పార్టీ మధ్య గొడవలు పెట్టే విధంగా వారికి ద్వేషాలు కలిగించే విధంగా ప్రవర్తించవద్దన్నారు.

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

4

శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించండి



నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రఘు పాల్ చిన్న వ్యాపారస్తులకు టాక్సీ డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో ప్రిన్స్ కార్నర్ రైతు బజార్ చిరు వ్యాపారుల లకు టాక్సీ డ్రైవర్లకు సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ప్రచారంచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పట్టణ నాయకులు బద్దెల ఎల్లయ్య, వనం రాజు ఆవాజ్ నాయకులు లతీఫ్ బాయ్, ఇక్బాల్ క్రాంతి, అఫ్రాన్ ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : పదవులతో సంబంధం లేకుండా ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సీనియర్ నాయకులు పులిగిల్ల మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం భువనగిరి నియోజకవర్గ ఆ పార్టీ అభ్యర్థి కొండమడుగు నరసింహ గెలుపును కోరుతూ పులిగిల్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై ఏనాడూ అసెంబ్లీలో నోరు విప్పలేదలేదన్నారు. అలాంటి వారికి చరమ గీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డి బిక్షపతి, వేముల అమరేందర్, బొడ్డు రాములు,వనం యాదయ్య, మామిడి సురేష్, వరికుప్పల బాబు, ఈర్ల యాదయ్య, వేముల జ్యోతి బస్,వేముల రాములు,వేముల యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంతోనే గ్రామాలభివృద్ధి

- బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని గ్రామ శాఖ ఆధ్వర్యంలో రామాజీపేటలో శుక్రవారం, కాంగ్రెస్ పార్టీలో చేరిన పాల సంఘం మాజీ చైర్మన్ కోలా మల్లేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుండే శ్రీశైలం ఇతర నాయకులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంక్షేమం అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమానికి రామాజీపేట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుండే సిద్దులు, నాయకులు ఉపాధ్యక్షులు మొగిలిపక నరేష్, కృష్ణ స్వామి, గ్రామ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శంకర్, నమిల శ్రీశైలం, కల్లూరు భాస్కర్ రెడ్డి, కుండే ఆంజనేయులు, ఆరె మధు, కొమరయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో బంగారు పతకం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 16న నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొన్న చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వి.అఖిల్‌చంద్ ప్రతిభ కనబర్చిన బంగారు పతకం సాధించారు. 8వ తరగతి చదువుతున్న వి.అక్షర కాంస్య పతకం సాధించారు. శుక్రవారం పాఠశాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు అభినందించారు.

తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ చేసుకోవాలి

- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి
- గొంగిడి సునీతకు హైటెక్ విజయాన్ని అందించాలి
- బండా ప్రకాష్ ముదిరాజ్



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ చేసుకోవాలి అని, అది బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం, మండలంలోని వంగపల్లి లో ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తెచ్చుకున్న తెలంగాణను గొప్పగా మలుచుకోవాలంటే మనమందరం కలిసికట్టుగా ఉండాలి అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ రాష్ట్రం గొప్పగా ప్రగతి సాధిస్తుందన్నారు. తెలంగాణ అనేక రంగాలలో నెంబర్ వన్ సాధించిందని కేంద్రం పార్లమెంటులో ప్రకటించారని అన్నారు. కేంద్ర మంత్రులు అనేక అవార్డులు కూడా ఇచ్చారని అన్నారు. తెలంగాణలో పేదరికం పోవాలి, సబ్బండవర్ణాలు అభివృద్ధి చెందాలి అనేది కేసీఆర్ ఆకాంక్ష అని అన్నారు. ఏ సామాజిక వర్గానికి ఏ సంక్షేమ పథకాలు అవసరమో కెసిఆర్ కు తెలుసు అన్నారు. ఆర్థికంగా అన్ని కులాలు బాగుపడాలని అనేక సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నారన్నారు. డీసీసీబీచైర్మెన్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో 25 ముదిరాజు సంఘ భవనాలు మంజూరు చేసాము అని, దానిలో కొన్ని నిర్మాణాలు కూడా పూర్తి అయినాయి అన్నారు. రాబోయే కాలంలో ఇంకా కొన్ని ముదిరాజ్ భవనాలను మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్సీ, శాసన మండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భావనాన్ని నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం ముదిరాజు అభివృద్ధికి కృషి చేస్తుందని అందరూమాఆర్ఎస్ వెంటే ఉండి గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హరి శంకర్ గౌడ్, కొలుపుల హరినాథ్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ బలపాటి సత్యనారాయణ, ప్రొఫెసర్ దినేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు సంజయ్ బాబు, పల్లెపాటి బాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వాకిటి కృష్ణ, పల్లెపాటి మాధవులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

బీఆర్ఎస్ గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో యువజన సమ్మేళనం యువజన విభాగం మున్సిపాలిటీ అధ్యక్షులు తొర్పునూరి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత బీఆర్ఎస్ వైపు ఉందన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, యువతకు లక్ష ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలని యువతను కోరారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నారాయణపురం జడ్పీటీసీ వీరమల్ల భానుమతివెంకటేశ్‌గౌడ్, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, పాశం సంజయ్‌బాబు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్‌డి.ఖలీల్, సుర్కంటి నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

తండ్రి గెలుపు కోరుతూ తనయుడు ప్రచారం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని 8వ వార్డులోని జంఖాన్ గూడెం, సీతానగర్, రామ్ నగర్, పహాడి నగర్ - మదీనా మస్జిద్, జలీల్ పుర-మస్జిద్ ఈ షాబాజ్, పహాడి నగర్ - మస్జిద్ తాహెరా ప్రాంతలలో ఇంటి ఇంటికి కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం చేసి, చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు శ్రీరామ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ మండల నాయకులు చీర బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని మర్యాల గ్రామంలో నవతెలంగాణ తో మాట్లాడుతూ.. ఈ 12 రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక సైనికుని వలె పనిచేసి కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోనికి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిర్లా ఐలయ్యకు ఓటు వేసి ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



నిరుద్యోగుల ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలో నిరుద్యోగులు యాత్ర పేరుతో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కరపత్రాల పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని తెలిపారు.

ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజపేట మండలంలోని పారుపల్లి, గ్రామంలో రాపోలు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆరు గ్యారెంటీ స్కీములను ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది.బీర్ల ఐలయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని, 500 కే గ్యాస్ సిలిండర్ లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మోటే బాల మల్లేశం, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి భూపతి యాదగిరి, జూకంటి వీరయ్య, గౌర బక్కయ్య, రాములు, కొండల్ రెడ్డి, నరసింహులు, భాస్కర్ ,ఉపేందర్, బాలకృష్ణ ,కపిల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేర్ పట్టణంలో 7 వ వార్డులో బూత్ నెంబర్ 182 లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ,బీర్ల. ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, కాంగ్రెస్ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఓటర్ల నుంచి మంచి సానుకూల స్పందన వస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాళ్లపల్లి. మహేష్, చాగంటి కృష్ణ, యాట విజయలక్ష్మి, .భాస్కర్, వెంకటేష్, ఎల్లేష్ పాల్గొన్నారు.

పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలి

- పైళ్ల వనిత



నవతెలంగాణ-వలిగొండరూరల్

ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత కోరారు. శుక్రవారం మండలంలోని ఎం తుర్కపల్లి, పహిల్వాన్ పురం గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. పైళ్ల శేఖర్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఆయన్ను గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఎంపీటీసీ తుమ్మల వెంకట్ రెడ్డి, గుండు శేఖర్ రెడ్డి, ఎడ్ల నిరంజన్ రెడ్డి, బట్టు నరేష్, పహిల్వాన్ పురం సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, రాగీరు బాల రాజు, వనగంటి జంగయ్య, బెల్లి నర్సింహా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు ఇండ్లల్లోనే పేద కుటుంబాలు

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు
- ప్రజా విశ్వాసం కోల్పోయిన కేసీఆర్
- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇండ్లు తప్ప ఈ ప్రభుత్వాలు కొత్త ఇండ్లు నిర్మించి ప్రజలకు ఇవ్వలేదని దీంతో అనేక పేద కుటుంబాలు ఇరుకు ఇండ్లల్లోనే జీవనం సాగిస్తున్నాయని సిపిఐ(ఎం) పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని భోగారం గ్రామంలో ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1200మంది బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో ఆ త్యాగాల కుటుంబాలను ఈ పాలకులు ఆదుకోలేకపోయారని ఆయన విమర్శించారు. పాలకులు సెంటిమెంటు మాటలు, అందమైన అబద్దాలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఎస్సీ, బీసీ, ఇతర పేద వర్గాల కాలనీలన్నీ అభివృద్ధికి నోచుకోకుండా అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం అలాగే ఉందని, మూసి ప్రాజెక్టు లో పుటిక తీయకపోవడం మూలంగా నీటి సామర్థ్యం నాలుగు టీఎంసీల నుండి రెండు టీఎంసీలకు పడిపోయిందని, గత ఎన్నికలలో పుటిక తొలగించి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ఈ పాలకులు తుంగలో తొక్కారని విమర్శించారు. ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసగిస్తున్నారు. రామన్నపేట ఆసుపత్రిని వంద పడకలుగా స్థాయి పెంచడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కమ్యూనిస్టులపై నియోజకవర్గంలో ఆదరణ పెరిగిందని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి శాసనసభకు పంపాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పట్ల రాష్ట్ర ప్రజల్లో నమ్మకం పోయిందని మార్పు రావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు.



అభివృద్ధి చూసి ఓటెయ్యాలని అడుగుతున్న అవి ఎక్కడ కనిపించడం లేదని ప్రజలకు చూపించలేకపోతున్నారని ఆయన అన్నారు దళిత బంధు అందరికీ అందలేదని రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వలేదని ఎక్కడ కూడా ఒక ఇల్లు నిర్మించిన పాపను పోలేదన్నారు. ఎన్నికలవేళ హడావుడిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కొన్ని పథకాల అమలుకు ప్రారంభోత్సవాలు చేశారని అవి కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే ప్రజలు మోసపోవద్దన్నారు. కమ్యూనిస్టులను చట్టసభలకు పంపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మల్లం మహేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సర్పంచ్ జల్లల లక్ష్మమ్మ, మండల నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గాదె నరేందర్, బర్ల బాబురావు, మేడి గణేష్, ఎస్ఎఫ్ఐ కేంద్రకమిటి సభ్యురాలు మెడబోయిన మమత, గొరిగే సోములు, మెడబోయిన శీను, వేముల సైదులు, బావండ్లపల్లి బాలరాజు, మునుకుంట్ల లెనిన్, మెట్టు శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూలో వాలీబాల్ పోటీలు

మొదటిపేజీ తరువాయి...

చేయనున్నట్టు తెలిపారు. మహిళా విభాగంలో టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి భువనగిరి ప్రథమ స్థానము ఎమ్మెన్నార్ సిపి చౌటుప్పల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి పురుషుల విభాగంలో ఈ పోటీలు శనివారం సైతం కొనసాగుతాయి ఈ కార్యక్రమంలో ఎంజియూ పీడీలు డాక్టర్ మురళి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పీడీలు అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు



పోలింగ్ స్టేషన్లో వసతులు పూర్తి చేసుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ- రాజాపేట

పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు పూర్తి చేసుకోవాలని, ఇంటింటికి వెళ్లి ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలని, వాటితో పాటు ఓటర్ గైడ్, సి -విజిల్ యాప్ అవగాహనా కరపత్రాలు అందించాలని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె.జెండగే అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన రాజపేట మండలంలోని రేణిగుంట జిల్లా పరిషత్ హైస్కూల్లోని 102, 103 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ నిబంధన ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఓటు చేసేలా క్షేత్రస్థాయిలో ఓటర్ స్లిప్పులు, ఓటర్ గైడ్ అందించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలనే అవగాహన క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్పించాలని సూచించారు. ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

ఎంజీయూలో వాలీబాల్ పోటీలు

మొదటిపేజీ తరువాయి...

చేయనున్నట్టు తెలిపారు. మహిళా విభాగంలో టీఎస్ డబ్ల్యూ ఆర్ డి సి భువనగిరి ప్రథమ స్థానము ఎమ్మెన్నార్ సిపి చౌటుప్పల్ ద్వితీయ స్థానంలో నిలిచాయి పురుషుల విభాగంలో ఈ పోటీలు శనివారం సైతం కొనసాగుతాయి ఈ కార్యక్రమంలో ఎంజియూ పీడీలు డాక్టర్ మురళి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర పీడీలు అధ్యాపకులు క్రీడాకారులు పాల్గొన్నారు

ప్రచార హోరు..నేతల జోరు

మొదటిపేజీ తరువాయి...

ఎండగట్టారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ గులాబీ పార్టీని గెలిపించాలని కోరారు.

20న కేసీఆర్ పర్యటన

ఈనెల 20, 21న ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండజిల్లాలో పర్యటించనున్నారు. ప్రజా ఆశీర్వాద సభ పెండింగ్‌లో ఉన్న నకిరేకల్, నల్గొండ, సూర్యాపేట నియోజకవర్గాల్లో సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఈనెల 21న సూర్యాపేటలో రెండోసారి నిర్వహించే సభలో కేసీఆర్ పాల్గొంటారు. ఈ రెండు సభల ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కేసీఆర్ సభలు పూర్తవుతాయి. ఇప్పటికే నల్గొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షోలు నిర్వహించారు. ఈనెల 20న కేటీఆర్ ఆలేరు మిర్యాలగూడలో, 22న కోదాడ పట్టణంలో రోడ్ షోలలో పాల్గొననున్నారు.

26, 27న నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో సీతారాం ఏచూరి పర్యటన, 28న కోదాడ, హుజూర్‌నగర్‌లో బృందాకరత్ రోడ్‌షోలు

ఈనెల 26న సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నల్గొండ జిల్లాలలో పర్యటించనున్నారు. సిపిఎం అభ్యర్థులను గెలుపుకు ఆకాంక్షిస్తూ ఖమ్మం జిల్లాలలో పాలేరులో జరిగే బహిరంగ సభలో పాల్గొని మధ్యాహ్నం నల్గొండ జిల్లా మిర్యాలగూడ, మిర్యాలగూడలో జరిగే రోడ్ షో లలో పాల్గొననున్నారు. కాగా నేడు శనివారం సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎంపీ విజయన్ రాఘవన్ మిర్యాలగూడలో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి తరపున ప్రచారం చేయనున్నారు. మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో మండలంలోని గూడూరు, లక్ష్మీపురం, రుద్రారం గ్రామాలలో మీటింగ్ నిర్వహించి ప్రసంగించనున్నారు.అదేవిధంగా 27న భువనగిరి నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు కోసం బహిరంగసభలు, రోడ్‌షోల్లో సీతారాం ఏచూరి పాల్గొననున్నారు. ఈ నెల 28న కోదాడ, హుజూర్‌నగర్‌లోలో నిర్వహించేరోడ్‌షోల్లో పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకారత్ పాల్గొనున్నారు.

రాహుల్, ప్రియాంక సభలకు ప్లాన్

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారానికి జాతీయస్థాయి నేతలను పిలిపించి ప్రచారం చేయించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారాన్ని వేగవంతం చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు జాతీయ నేతలను పిలిపించే ప్రయత్నం చేస్తున్నారు నేడో.. రేపో రాహుల్ గాంధీ పర్యటన నల్గొండ జిల్లాల్లో ఉండే విధంగా నాయకులు ఏర్పాటు చేస్తున్నారు ఆయనతోపాటు ప్రియాంక గాంధీ కూడా సభలలో పాల్గొనే విధంగా కసరత్తు చేస్తున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఏపీకి చెందిన మాజీ మంత్రి రఘువీరారెడ్డిల రోడ్ షోలను హుజూర్‌నగర్ ,కోదాడలో ఏర్పాటు చేసేందుకు ఉత్తంకుమార్ రెడ్డి సిద్ధం చేశారు.

నేడు అమిత్ షా రాక

బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచార చేసినందుకు ఆ పార్టీ నేతలు రంగంలో దిగారు. ఇప్పటికే కేంద్ర మంత్రులు శోభ కరీం డ్లజె, అనురాగ్ ఠాగూర్ రాజు, చంద్రశేఖర్‌లు ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. నేడు మధ్యాహ్నం నల్గొండలో జరిగే సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగించనున్నారు. ఇతర నేతలు కూడా ప్రచారం చేసేలా బీజేపీ నేతలు ఏర్పాటు చేస్తున్నారు.

రాజకీయాలను కలుషితం చేసిన పార్టీలను ఓడించండి

మొదటిపేజీ తరువాయి...

పిలాయిపల్లి కాలువల తవ్వకంలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికి భూ నష్టపరిహారం అందకపోగా కాలువలు కూడా పూర్తి కాలేదని విమర్శించారు. రామన్నపేట ప్రభుత్వాసుపత్రి 100 పడుకలుగా మారుస్తామని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గత ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి మరిచారని, హామీలే తప్ప అమలుకు నోచుకోక ప్రచారానికే మిగిలిపోయిందన్నారు. మూసి గత దశాబ్దాలుగా శిథిలావస్థకు చేరిన ఆధునికీకరణకు నిధులు కేటాయించలేదన్నారు. పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదన్నారు. కేవలం కొన్ని సిసి రోడ్లు వేసి అదే అభివృద్ధిని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సిపిఐ (ఎం) పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపిస్తే సభలో రామన్నపేట ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ పాలకులు ప్రజలు, బాధితులు, ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి ఆందోళన నిర్వహించే ధర్నా చౌక్ లను కూడా ఎత్తివేసారని, తాము గెలిపించిన పాలకులను కలుసుకునే అవకాశం కూడా లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి పాలకులకు బుద్ధి చెప్పే అవకాశం లభించిందని ఓటర్లు సద్వినిగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, మల్లం మహేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, సర్పంచ్ జల్లల లక్ష్మమ్మ, మండల నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, గాదె నరేందర్, మేడి గణేష్, ఎస్ఎఫ్ఐ కేంద్రకమిటి సభ్యురాలు మెడబోయిన మమత, గొరిగే సోములు, మెడబోయిన శీను, వేముల సైదులు, బావండ్లపల్లి బాలరాజు, మునుకుంట్ల లెనిన్, మెట్టు శ్రవణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో సముచిత స్థానం

- **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

నవతెలంగాణ-కోదాడరూరల్

ఆర్యవైశ్యులకు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని వాసవి భవన్లో



తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి. ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాకముందు సగటు మనిషిపై రూ.20,000 ఉన్న అప్పు సీఎం కేసీఆర్ భవిష్యత్ తరాలను తాకట్టుపెట్టి ప్రతి మనిషిపై లక్ష రూపాయల వరకు అప్పు చేశారన్నారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు,మేడిగడ్డ బ్యారేజీలు కళ్ళ ముందే కూలిపోతుంటే సీఎం కేసీఆర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు.కమీషన్లను కక్కుర్తితో నాసిరకంగా ప్రాజెక్టు పనులు నిర్మించడంతో నిర్మించిన మూడేండ్లకే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉందన్నారు.కోదాడలో గతంలో ఎన్నడూ లేని విధంగా దోపిడీలు, దౌర్జన్యాలు, రౌడీయిజం పెరిగి పోయాయన్నారు. పోలీసులను ఉపయోగించి సామాన్యులపై కేసులు పెట్టి వేధించడంతో పాటు గంజాయి సప్లై చేస్తూ యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని విమర్శించారు. మరొక 16 రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతున్నదన్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కోదాడు ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, వంగవీటి రామారావు, గరినే కోటేశ్వరరావు, వెంపటి వెంకటేశ్వరరావు,గరినే శ్రీధర్, పైడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సభలో కమ్యూనిస్టులు లేనిలోటు కనిపించింది

- **సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి**

నవతెలంగాణ-నాంపల్లి

శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు



గత శాసనసభ కాలంలో స్పష్టంగా కనిపించిందని మునుగోడు నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం, వడ్డేపల్లి, చిట్టెంపహాడ్, నాంపల్లి, తిరుమలగిరి, పసునూరు గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. అవకాశవాద రాజకీయాల అభ్యర్థులను తిరస్కరించాలని, ప్రజల పట్ల ప్రజాతంత్ర సామాజిక లౌకిక పోరాట శక్తులు బలపరిచిన సీపీఐ (ఎం) అభ్యర్థులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు మీద ఓట్లు వేసి గెలిపించాలని ఆకోరారు. ఈ ప్రచారంలో ఆ పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ట శివకుమార్ , కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, కొట్టం యాదయ్య, మహైల సత్తయ్య, ముఖేష్, వెంకటయ్య, గోవిందరాజు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేముల వీరేశం గెలుపు ఖాయం

- **కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వేముల వీరేశం కి నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ డిక్లేర్ అయిన రోజే గెలుపు కాయం అయింది అని మాజీ ఎంపీ, ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన శాసనసభ ఎన్నికల ప్రచారానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు నకిరేకల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మోసం చేశాడన్నారు. చిరుమర్తి లింగయ్య అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టాడాని ఎద్దేవా చేశారు. తాను కాంగ్రెస్‌లో రాకముందే వీరేశంకు టిక్కెట్ ఇప్పించానని, వీరేశంకి నకిరేకల్‌లో టిక్కెట్ డిక్లేర్ అయిన రోజే గెలుపు కాయం అయిందన్నారు. కెటిఆర్ నీకు దమ్ముంటే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించు సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ తను కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి ప్రధాన కారణం రాజగోపాల్‌రెడ్డి అని తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఈ జిల్లాలో ఆదుకునే గుణం ఉందన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పై మాట్లాడే అర్హత కెటిఆర్‌కు లేదన్నారు. నవంబర్ 30 నాడు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించవాలసిందిగా మనవి చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దైదరవీందర్ మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి , దూదిమెట్ల సత్తయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్యా,, పున్న కైలాష్, అలుగుబెల్లి వివేకానంద రెడ్డి, బండ అమృత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





గెలిచినా..గెలవకున్నా స్థానికంగానే ఉంటా

- **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిరెడ్డి**

నవతెలంగాణ-కోదాడరూరల్

తాను గెలిచినా..గెలవకున్నా స్థానికంగా ఉంటానని,తనపై కొందరు కావాలనే స్థానికంగా ఉండడని ప్రచారం చేస్తుండడాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌పద్మావతిరెడ్డి ఖండించారు.శుక్రవారం మండలంలోని ద్వారకుంట, చిమిర్యాల, మంగళ్‌తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ద్వారకుంట గ్రామంలో గ్రామానికి చెందిన గద్దె నరేందర్, బీమాల బ్రహ్మం, శరంశెట్టి లక్ష్మణ్, వెంకన్న, గ్రామానికి చెందిన 10 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి.వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మండల పరిధిలోని చిమ్మిరియాల గ్రామంలో గ్రామ పెద్దలు గురవయ్య, లాలు, పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించారు.మంగళ్‌తండా గ్రామంలో ఇటీవల కాంగ్రెస్‌లోకి వచ్చిన గ్రామ సర్పంచ్ రమావతి పద్మ జబ్బార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.నియోజకవర్గంలోని యువత గంజాయికేసుల్లో జైళ్లలో మగ్గుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకో వచ్చన్నారు. హస్తం గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక మంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, పాండు రంగారావు, జడ్పిటిసి కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి,వార్డు కౌన్సిలర్ సామినేని ప్రమీల, కేఎల్ఎన్ ప్రసాద్ మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ వెంకటేశ్వర్లు,వీరు నాయక్,నల్లురి అప్పారావు, వీరప్రసాద్, తాటినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతా

- **ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిలుట్లరఘు**

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తనను ఎమ్మెల్యేగా గెలిపించినట్టయితే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెడతానని ఏఐఎఫ్‌బీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు శుక్రవారం స్థానిక మసీదులో ముస్లిములతో జరిగినఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.కులాలకు, మతాలకు, ప్రాంతాలకతీతంగా ప్రతిచోటా తాను తప్పక అభివృద్ధి చేస్తానన్నారు. ఈ ప్రాంత నివాసిగా ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. గతంలో తాను మసీదులకు పీర్ల చావళ్ళకు సహాయ సహకారాలు చేసిన సందర్భాలను ఆయన వివరించారు. తనతో ఉండి తనతో లబ్ది పొంది తన వెంట ఉన్న కొంతమంది తనను మోసం చేసి కాంగ్రెస్ ,బీఆర్ఎస్‌లో తిరుగుతున్నారన్నారు.మసీదులో ఉన్న పెద్దలు,ముస్లిం వర్గాల వారు తనకు మద్దతు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో రోజు ఫౌండేషన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యం

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్**

నవతెలంగాణ-నాగారం

బీఆర్ఎస్‌తోనే సంక్షేమపథకాల అమలు సాధ్యమని ఆ పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యేఅభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి, డి కొత్తపల్లి ,మామిడిపల్లి, నాగారం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు వీరతిలకం దిద్ది మంగళ హారతులు,డప్పు చప్పులతో కోలాహలంగా కళా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి నియోజకవర్గానికి నీళ్లు తీసుకువచ్చి సస్యశ్యామలం చేశామని పేర్కొన్నారు బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు కులంకుశంగా వివరించారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌కు



అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఎంపీపీ కూరంమణి వెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్లమణిమాల, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, వైస్‌చైర్మెన్ యారాల రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు పొదిల రమేష్‌గౌడ్,సర్పంచులు యారాల నర్సింహారెడ్డి, బిళ్ళ పుష్పమాల సత్తిరెడ్డి పాల్గొన్నారు.

నాకు అహంకారంలేదు

- **నీతి, నిజాయితీతో పనిచేస్తున్నా**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నాకు ఎలాంటి అహంకారం లేదని నీతి నిజాయితీతో పని చేస్తున్నానని నాపై పోటీ



చేస్తున్న అభ్యర్థి నిందలు వేస్తున్నాడని బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో గౌడ సంఘం ఆలేరు, యాదగిరిగుట్ట,రాజాపేట మండలాల ఆత్మీయ సమ్మేళనం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ,మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నీతినిజాయితీకి పేరన్నారు. అవినీతికి పోలేదని, తన భర్త డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి న్యాయబద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఎన్నో కార్లు కొనుకున్నానని, బంగ్లాలు కొనుకున్నానని, నిసిగ్గుగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. పరిధిలోనే ఉంటూ పని చేసుకుంటూ వెళ్తున్నానని, తన పేరు చెప్తే గౌరవం ఉండాలి కానీ అగౌరవం ఉండకూడదు అంటూ ఆవేదన వెలుబుచ్చారు. తనకు ప్రభుత్వ విప్‌గా, ఎమ్మెల్యే వచ్చే వేతనంతో ఈఎంఐలు పెట్టి కార్లు కొనుకున్నానని దీనికి మీ అభ్యంతరం ఏంటి అని ప్రశ్నించారు. తెలిసి, తెలియక తప్పు చేస్తే , ఇబ్బందులు కలిగితే క్షమించాలని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. కేరళ రాష్ట్రం తరహాలో టెక్నాలజీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. గౌడ సామాజిక వర్గానికి మార్కెట్ కమిటీచైర్మెన్, గ్రంథాలయాల చైర్మెన్, పీఏసీఎస్ చైర్మెన్ పదవులను పదవులు కట్టబెట్టమన్నారు.

రేవంత్‌రెడ్డి తెలంగాణను తెగ నమ్ముతాడు : బూడిద భిక్షమయ్యగౌడ్

టీడీపీ ఏజెంటు కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే తెలంగాణను తెగ నమ్ముతాడని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిక్షమయ్య గౌడ్ అన్నారు. గౌడ్ అన్నలను కడుపులో పెట్టుకొని ప్రభుత్వం చూస్తుందన్నారు. గౌడ కులస్తులు ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక రాష్ట్రంలో కళ్ళు నిషేధించి, గీత కార్మికులకు వృత్తి లేకుండా చేస్తున్నా రన్నారు. బీసీ బందు,దళిత బంధు తరహాలో గౌడ బంధు పథకంఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళిక రూపొంది ంచారన్నారు. జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత నియోజకవర్గం అభివృద్ధి కట్టుబడి పనిచేసిందన్నారు. ప్రజలు సునీతను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. నాయకులు పుట్ట మల్లేశం సభకు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆలేరు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగని. శంకర్ గౌడ్ పీఏసీఎస్ చైర్మెన్ మొగలిగాని మల్లేశం, మోటకొండూరు వైస్, ఎంపీపీ ఇల్లెందుల. మల్లేశం, మున్సిపల్ చైర్మెన్ ఎరికల సుధా మహేందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద. రవీందర్, మార్కెట్ డైరెక్టర్ కోరుకోపుల. కిష్టయ్య, కోటగిరి. పండరి,సిసా. మహేశ్వరి ప్రభాకర్ గౌడ్,బిసా. కృష్ణంరాజు, ముప్పిడి.సత్యం గౌడ్, ఆరే. రాములు, స్వామి, గనగాని నం ిసింహులు, సీస సత్తయ్య, ఆలేరు, యాదగిరిగుట్ట,రాజాపేట మండ లాల గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన వేముల భూలక్ష్మీ

నవతెలంగాణ-చింతలపాలెం

సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు వేముల భూలక్ష్మి శుక్రవారం సొంత పార్టీ గూటికి చేరారు.ఈ సందర్భంగా మండల ప్రదాన కార్యదర్శి కే సుందరమౌలేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జే.పుల్లయ్య, చినరామయ్య, మహత్యం, రామకోటిరెడ్డి, గోవిందరెడ్డి, రవి పాల్గొన్నారు.



మీ గొంతుకనౌతా గెలిపించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

నిస్వార్థ ప్రజా సేవకుడినైన తనకు ఓటువేసి గెలిపిస్తే అసెంబ్లీలో ప్రజా సమస్యలను లేవనెత్తే వారి గొంతుకను అవుతానని మిర్యాలగూడ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కొత్త పేట తండా, గోన్యా తండా, దూద్యా తండా, పెద్ద తండా, కె జె ఆర్ కాలనీ, కేతవత్ తండా, దిలావర్ పూర్, తూర్పు తండా, కల్లేపల్లి, గాంధీ నగర్, నర్సాపురం, రాజగట్టు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పూజారి, దేవుడు లేని గుడి కమ్యూనిస్ట్ ఎమ్మెల్యే లేని అసెంబ్లీ ఒకటేనని చెప్పారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే అసెంబ్లీలో కమ్యూ నిస్ట్ ఎమ్మెల్యే ఉండాల్సిందే నని చెప్పారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. నయా నవాబు మాదిరిగా దొరల గడీల పాలన సాగిస్తున్న కెసిఆర్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర



వ్యతిరేకత ఉందన్నారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు తాను కూడా పోరాటం చేయనున్నట్లు చెప్పారు. నీతి నిజాయితీగా పార్టీలకు అతీతంగా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రస్తావించే తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్ ,సిపిఎం సియర్ నాయకులు పాపా నాయక్, ఎర్రా నాయక్, మండల కార్యదర్శి వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితుల సమస్య పరిష్కారం కావాలంటే సీపీఐ(ఎం)కు ఓటేయండి

- సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని సాగు నీటి సమస్యతో పాటు నిర్వాసితుల సమస్య పరిష్కారం కావాలంటే ప్రజల పక్షాన పోరాడే



సీపీఐ(ఎం) అభ్యర్థి అయిన తనకు సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ కోరారు. శుక్రవారం మండలంలోని పెంచికలపహడ్, రామకృష్ణాపుర, చందుపట్ల, బండసోమవారం, గౌస్‌నగర్, తుక్కాపురం, తిమ్మాపురం, వడపర్తి, గ్రామాల్లో ఇంటింటికి ప్రచారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ సీపీఐ(ఎం) అభ్యర్థిగా తనను గెలిపిస్తే భువనగిరి మండలంలోని పలు గ్రామాలకు బస్వాపురం ప్రాజెక్టు నుండి కాలువ ద్వారా వడపర్తి కత్వాలోకి నీరు తెచ్చి భువనగిరి పెద్ద చెరువు నింపి, భువనగిరి మండలంలోని పలు గ్రామాల రైతాంగానికి సాగునీరు అందిస్తామని తెలిపారు. అందిస్తామని బస్వాపురం ప్రాజెక్టు ముబాధితులైన తిమ్మాపురం నిర్వాసితుల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ఆందోళన, పోరాటాలు నిర్వహించామన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పూర్తిస్థాయి ప్యాకేజీ విషయంలో పార్టీగా బాధ్యత తీసుకుంటామన్నారు. అనేక కూలీ ,భూమి, సామాజిక పోరాటాలకు నాయకత్వం వహించిన తననియోజకవర్గ ప్రజలందరూ అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ ,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీర్లపల్లి ముత్యాలు, గంటేపాక శివ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, పెంచికలపాడు సర్పంచ్ సిలివేరు పుష్ప ఎల్లయ్య, మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండాపురం యాదగిరి, నాయకులు కూకుట్ల కృష్ణ, పోషయ్య పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకకే పట్టం కట్టండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



ప్రశ్నించే గొంతుకగా మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తనను మునుగోడు ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలంలోని నామపురం, ఇందుర్తి, కొట్టాల, శివన్నగూడ, మర్రిగూడ, తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, ఎర్రగండ్లపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మతోన్మాద బిజెపికి, అధికార మదంతో విర్రవీగుతున్న బీఆర్ఎస్ కు మునుగోడు ప్రజలులే తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిఐటియు మరియు అనుబంధ రంగాల కార్మికుల సమస్యల సాధనకై నిరంతరం పోరాడుతున్న చరిత్ర సిపిఎం పార్టీదే అన్నారు. తాను ఈ ప్రాంతం బిడ్డనని ఈ ప్రాంత సమస్యలు అనునిత్యం చూసినవాడినని ఈ ప్రాంత సరిహద్దులు కూడా తెలవని వ్యక్తులు, ఈ ప్రాంత ప్రజల సమస్యలు ఎలా పరిష్కరిస్తారో ఆలోచన చేయాలని అన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి గెలిపిస్తే మునుగోడు ప్రజల సమస్యలపై అసెంబ్లీలో గొంతు వినిపిస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం,కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముత్తి లింగం, సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే గ్రామాలభివృద్ధి

- ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు .శుక్రవారం ఇంద్రియాల గ్రామానికి చెందిన ధరావత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది యువకులు కాంగ్రెస్ , బీజేపీ నుండి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉందని కేసీఆర్ పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల నాయకుడన్నారు. తెలంగాణలో బంగారు తెలంగాణ మార్చడానికి మరోసారి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ రైతు సమయమున సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ సుధాకర్ రెడ్డి . ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.



కార్మికుల, కూలీల పక్షాన పోరాడేది ఎర్రజెండా ఒక్కటే

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, కూలీల హక్కుల కోసం పోరాటం చేసేది సీపీఐ(ఎం) పార్టీ ఒక్కటేనని అలాంటి పార్టీకే ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తిప్పర్తి మండలం మామిడాల, యాపలగూడెం, గోదావరి గూడెం, ఎల్లమ్మ గూడెం, ఆరెగూడెంలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ ఎత్తిపోతల పథకం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసి విజయం సాధించిందని నేడు మండలంలోని రైతులకు వ్యవసాయానికి నీళ్లు అందడం కోసం పోరాటం చేసి నీళ్లు సాధించినదని పేర్కొన్నారు. రైతులకు కరెంటు సమస్యలు తీర్చడం తీర్చడం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఎం అని అలాంటి పార్టీకి ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తిప్పర్తి మండలంలో జడ్పిటిసిగా ఉన్నప్పుడు అనేక సమస్యల పైన అధికారుల తో కొట్లాడి సమస్యలు పరిష్కరించుకున్న ఘనత సిపిఎం పార్టీకి ఉందని ప్రజలు డబ్బు మద్యమానికి అమ్ముడుపోకుండా నీతి నిజాయితీగా సిపిఎం పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి, సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్యం బిక్షం, మాడుగులపల్లి మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, సిపిఎం నాయకులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, సిఐటియు మండల కన్వీనర్ భీమగోని గణేష్, సిపిఎం మండల నాయకులు గండమల్ల రాములు, దొంగరి వెంకన్న, బుల్లెద్దు నాగయ్య, జంజరాల ఉమా, పోకల శశిధర్, గండమల్ల యాదగిరి, శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నలపరాజు యాదయ్య, గజ్జి రాములు, శరత్, డివైఎఫ్ఐ నాయకులు దొంగరి నవీన్, సతీష్, వంశీ, ప్రవీణ్, కడారి శ్రీకాంత్, వల్లాల మహేష్, కన్నెబోయిన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వండి

- కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజపేట

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇవ్వాలని



కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్లయ్య ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజపేటలో ఏర్పాటు చేసిన ప్రజా చైతన్యత యాత్రలో ఆయన ప్రసంగించారు. కోట్ల రూపాయలు సంపాదించిన ఎమ్మెల్యే గొంగిడి సునీతకు, ప్రజాబలం ఉన్న కాంగ్రెస్ పార్టీకి మధ్య ఈఎన్నికలు జరుగుతున్నాయన్నారు. నీళ్లు, నిధులు నియామకాలు అని చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేసిన ప్రభుత్వాన్ని పాతాళంలోకి తొక్కాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే 6 గ్యారంటీ స్కీలను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ పలుమార్లు రఘునాథపురం మండలం కోసం విన్నవించుకోగా ఎమ్మెల్యే గొంగిడి సునీత పట్టించుకోలేదేన్నారు. రఘునాథపురం గ్రామంలోని ఆలయాల్లో పూజలు చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి యాత్రను కొనసాగించారు. ప్రజలు నాగలిని బహూకరించారు. అనంతరం చల్లూరు, బేగంపేట ,రేణిగుంట, నరసాపురం ,రాజాపేట నేమిల, బసంతాపురం, కాలపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం సర్పంచి గాడిపల్లి శ్రవణ్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, సిపిఐ నాయకులు చిగుల లింగం, రఘునాథపురం గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రాజపేట మండలమాజీ జెడ్పిటిసి రాజిరెడ్డి, చిలువేరు బాలరాజు, పంచ వీరారెడ్డి, బోళ్ల కొండల్ రెడ్డి, గౌటే లక్ష్మణ్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, రాజపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కాలే సుమలత, ఇంజ నరేష్, సురేందర్ రెడ్డి,నమిల మహేందర్ గౌడ్, రాపోలు లక్ష్మారెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే వారినే గెలిపించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్నికలు వస్తుంటాయి ..పోతుంటాయి.. కానీ అభివృద్ధి చేసిన వారినే గెలిపించాలని బీఆర్ఎస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి, సర్వేలు, నారాయణపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి గెలిపిస్తే మిగిలిన అభివృద్ధిని పూర్తి చేస్తానన్నారు.పూటకో పార్టీ మారే



కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించాలన్నారు. 2018లో మునుగోడు ప్రజలు ఆయనను గెలిపిస్తే మధ్యలోనే రాజీనామా చేసి బీజేపీకి రూ.18 వేల కోట్లకు ఎమ్మెల్యే పదవిని అమ్ముకున్న మోసగాడన్నారు. పొరపాటున మరోసారి గెలిపిస్తే మీరు ఇచ్చిన ఎమ్మెల్యే పదవిని మరో 50 వేల కోట్లకు అమ్ముకుంటాడన్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గా గెలిపిస్తే 12 ఏళు అధికారంలో ఉండి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.12 లక్షలు ఖర్చు చేయలేదన్నారు.ఒ క్క కొబ్బరికాయ కొడితే 100 పనులు పూర్తి చేస్తామని చెప్పిన ఆయన ఒక్కపనైన పూర్తి చేశారా అని ప్రశ్నించారు. ఇట్లాంటి అభివృద్ధి నిరోధకులకు ఓట్లేస్తే గోసపడతారన్నారు. ఆలోచించి అభివృద్ధి చేసేవారిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు వీరమల్ల భానుమతి వెంకటేష్,ఎంపీటీసీ సభ్యులు నర్రి నరసింహ పావని,ఈసం యాదయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ జక్కిడి జంగారెడ్డి, నాయకులు కత్తుల లక్ష్మయ్య, నర్రి వెంకన్న గుండ్లపల్లి శంకరయ్య ఎముకల కిరణ్, కట్టెల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

c m y k

అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు

● జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి. కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్ ల కేటాయింపు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను ద్వారా బ్యాలెట్ యూనిట్లు నల్లగొండ 355, నకిరేకల్ 381, దేవరకొండ 385, మునుగోడు 383, నాగార్జున సాగర్ 373, మిర్యాలగూడ 328 యూనిట్ల చొప్పున పంపిణి చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. నవంబర్ 15న జరిగిన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నకిరేకల్, మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాలలో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, జిల్లా కేంద్రం ఈవీయం గోదాంలో ఎఫ్ఎల్సి పూర్తి చేసి రిజర్వ్ లో ఉన్న బియులను ర్యాండమైజేషన్ ను నిర్వహించి నకిరేకల్ నియోజక వర్గానికి 382, మిర్యాలగూడ నియోజక వర్గానికి, 330, నల్లగొండ నియోజకవర్గానికి 355 బ్యాలెట్ యూనిట్ లను అదనంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈనెల 18వ తేదీన మునుగోడు నియోజకవర్గం మినహా మిగతా (5) నియోజకవర్గాల లో అబ్జర్వర్లు, పోటీ చేసిన అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రెండవ దశ ర్యాండమైజేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పి. నర్సిరెడ్డి (సిపిఎం) పిచ్చయ్య (బిఆర్ఎస్), లింగస్వామి (బిజెపి), అశోక్ (కాంగ్రెస్), యాదగిరి (బిఎస్పీ), షేక్ మొయిన్ (ఎంఐఎం) కలెక్టరేట్ ఏవో మోతిలాల్, ఎలక్షన్ డిటీ విజయ్, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



రేపు జరగబోయే ఎన్నికల్లో పేద ప్రజల పక్షాన పోరాటం చేసేటటువంటి సీపీఐ(ఎం) అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మండల కార్యదర్శుల సమావేశంలో పాల్గొని వారన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత గిరిజన మైనారిటీ అట్టడుగు పేదల సమస్యల పైన పోరాటం చేసేటటువంటి సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, నల్ల వెంకటయ్య, రాములు, పి విజయకుమార్, నాగరాజు, ఆర్ లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'పైళ్ల శేఖర్ రెడ్డి కి ఓటేద్దాం తెలంగాణను గెలిపిద్దాం'

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి తన ధ్యేయంగా పనిచేస్తున్న పైళ్ల శేఖర్ రెడ్డికి మరోసారి ఓటు వేద్దాం తెలంగాణ ను గెలిపిద్దాం అని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని వ్యాపార వాణిజ్య సముదాయాలలో మెయిన్ రోడ్ లో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మళ్ళీ కరెంటు కోతలు తీసుకురావడానికి కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు కేసీఆర్ వల్లనే చీకటి రోజులు పోయి నిరంతర విద్యుత్తు వ్యవసాయానికి గృహాలకు వస్తుందన్నారు. కాంగ్రెసోళ్ళ చెప్పేవన్నీ అబద్ధాలు అని పేర్కొన్నారు. మత పిచ్చి లేపే బీజేపీకి పాతర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు ఎవి కిరణ్ కుమార్ రచ్చ శ్రీనివాస్ ములకల సత్యనారాయణ కుక్క దూగ కృష్ణ, మేడ బోయిన రాజు, కుశంగల జంగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన నీల శ్రీనివాస్

భువనగిరి హనుమాన్ వాడకు చెందిన టిడిపి నాయకులు నీల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మోటె రామకృష్ణ లు శుక్రవారం గ్రంథాలయ సంస్థల జిల్లా అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ముదిరాజుల సమక్షంలో ఇరువురు టిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మేలు చేస్తున్నాయన్నారు. కళ్యాణ లక్ష్మి, రైతుబంధు, గర్భిణులకు కేసీఆర్ కిట్టు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ల పెంపు పథకాల వల్ల మేలు జరుగుతుందన్నారు. భువనగిరి పట్టణం పైళ్ల శేఖర్ రెడ్డి వల్లనే అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. యువకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

హామీలన్నీ అమలు చేసి తీరుతాం

నవతెలంగాణ-కేతేపల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసి తీరుతుంది అని మునుగోడు, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం లు అన్నారు. శుక్రవారం కేతేపల్లి మండల కేంద్రములో రోడ్‌షో ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కోమటి రెడ్డి. రాజ్గోపాల్ రెడ్డి వేముల. వీరేశం వారి ఆధ్వర్యంలో కొత్తపేట గ్రామం నుండి గ్రామశాఖ అధ్యక్షులు రాచకొండ. శ్రీను గారి ఆధ్వర్యంలో ఉర శ్రీరాములు గారు బీ ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో జాయినింగ్ అయినా ఉర శ్రీరాములు చింతపల్లి ఆరోగ్యంతో పాటూ మరో 100 మంది చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్సాని గోవర్ధన్ రెడ్డి కత్తుల వీరన్న ఉర లింగయ్య ఉర వెంకన్న ఊళ్లేందుల పాపయ్య ఉయ్యాలా అంజయ్య, ఉర సత్తయ్య, ఉయ్యాలా రామకృష్ణ, మునగ నాని యాదవ్ జడ ప్రవీణ్ యాదవ్, ఇదిగాని కుమార్ యాదవ్, ఎస్ కె జానీమియా జనగాం జనార్ధన్ కొండా గూడూరు సత్యనారాయణ తాండా వెంకన్న చింతపల్లి షావిరైయ్యా పి సందీప్ గోపిత పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డీసీఎస్ఓ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వానాకాలం 2023-24 సీజన్ కు సంబంధించి నల్లగొండ మండలంలోని కొత్తపల్లి, కంచనపల్లి, ఎస్ ఎల్ బి సి గ్రామాలలోని పిఏసిఎస్ సెంటర్లను జిల్లా పౌరసరఫరాధికారి వి. వెంకటేశ్వర్లు శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24 సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు జిల్లాలో 30119 రైతుల వద్ద నుంచి 21800 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపినారు. 310 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్టు వివరించారు. కొనుగోలును మరింత వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. కొనుగోలు చేసినట్టు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ట్యాబ్ ద్వారా ఎంట్రీ చేసి రైతులకు త్వరితగతిన డబ్బులు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంటడిఎం నాగేశ్వరరావు ఉన్నారు.

జంపల్లి ఎంపిటిసి వాణి వీరు నాయక్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బీబీనగర్ మండలం జంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ వాణి వీరు నాయక్ లతో పాటు 20మంది యువకులు శుక్రవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి చేరికతో తండాలల్లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ పేదలకు, మహిళలకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి బీర్ల ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శారాజీపేట గ్రామ సర్పంచ్ బండ. పద్మ పర్వతాలు,కొల్లూరు గ్రామ సర్పంచ్, కోటగిరి. జయమ్మ,తూర్పుగూడెం గ్రామ సర్పంచ్ వంగల. శ్రీశైలం,గోలునుకొండ గ్రామ సర్పంచ్ బైరా పాకా. లక్ష్మీ రాంధ్రయ్య,గోలునుకొండ మాజీ పాల సెంటర్ చైర్మన్, కొలనుపాక. సత్యనారాయణ,ఆత్మకూరు మండలం కాప్రాయిపల్లి గ్రామ సర్పంచ్, వరలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు, జి.అశోక్, శ్రీశైలం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కే. వెంకటేశ్వరరాజు, యాదగిరి, నరేష్, ఎంపీటీసీ ఆర్. ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే మతిస్థిమితం లేని మాటలు

● నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కోమటిరెడ్డి సోదరులు ఓటమి భయంతోనే మతి స్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారు అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు . శుక్రవారం నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్.లో ఆయన మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన నాపై కోమటిరెడ్డి సోదరులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. సూర్యాపేటలో కాంగ్రెస్ అభ్యర్థి చిత్తు చిత్తుగా ఓడిపోవడం కూడా ఖాయమన్నారు. పేదోడి ఎదుగుదలను ఓర్వలేని మనస్తత్వం కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిది. ఉన్నారు.జీవితంలో గెలుపు ఓటములు అన్నీ చూసా, మీ బెదిరింపులకు బయపడేది మాత్రం లేదు...అధికారంలో ఉన్నప్పుడు జిల్లాను దోచుకున్న చరిత్ర కోమటిరెడ్డి సోదరులదని. చెప్పారు.రాజ్ గోపాల్ రెడ్డి అహంకారానికి మునుగోడులో భారీ మూల్యం చెల్లించక తప్పదు.. అని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రంథాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లి కార్జున్ రెడ్డి, ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చిందు కళాకారులు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామానికి చెందిన చిందు కళాకారుల సంఘం సభ్యులు శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి సమక్షంలో, ఆయన నివాసం వద్ద, పటేల్ గూడెం టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. పిల్లుట్ల యాదగిరి,యాదమ్మ, అమరేందర్, కుమార్,మురళి, రాజయ్య, సత్తయ్య,విష్ణు, పరుశురాం, గడ్డం, ముకుందం కృష్ణమోహన్, మనోహర్, హరికృష్ణ, నరేష్ ,వంశీ, సాయిలు, ఇందిరా ,సరస్వతి, సువర్ణ ,మమత, వసంత, మౌనిక ,ప్రవళిక, మాధవి, మనిషా, పరమేశ్వరి, పవిత్ర, విజయ, పద్మ నరసమ్మ తదితరులు టిఆర్ఎస్ పార్టీ చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బండ జహంగీర్, వెంట్రుక మధు, వసపరి, ఐలయ్య, బండ. రమేష్, బండ్రు. గణేష్, ఎవితే. శ్రీశైలం, ప్రవీణ్, శ్రీధర్, విజయ్, సంపత్ పాల్గొన్నారు.

రవీంద్ర కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ కు ప్రజలు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జి గుత్త అమిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఎన్నికల మేనిఫెస్టో టిఆర్ఎస్ చేపట్టినటువంటి పలు అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బడుగు బలహీన ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని మళ్లీ రేపు జరగబోయేటటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు ఒకేసాని లింగారెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, పట్టణ అధ్యక్షులు ఎలిమినేటి సాయి, తులసి రామ్ నాయక్, టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యం సాధిద్దాం

నవతెలంగాణ-నేరేడుచర్ల

దొరల పాలనకు చరమగీతం పాడి బహుజన రాజ్యం సాధించాలంటే ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాపోలు నవీన్ ఓటర్లను అభ్యర్థించారు.ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన బిడ్డనైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తద్వారా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి చేసి బహుజన రాజ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపంగ ఉపేందర్,నియోజకవర్గ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి,అమరవరపు వెంకటేశ్వర్లు, తకెళ్ళ నాగార్జున, సురేష్ బాబు, అదిమల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యలపై కరపత్రం విడుదల

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని కొమరబండ11వ వార్డులో ముఖ్యమైన 11 సమస్యలపై 11వ వార్డుకి చెందిన యువశక్తి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,ప్రజా ఉద్యమ నాయకులు దాసరి జయసూర్య కరపత్రాన్ని విడుదల చేశారు.శుక్రవారం జయసూర్య మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటినాకనీసం గ్రామంలో స్మశానవాటిక లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు.కొమరబండ గ్రామాన్ని ఈ మధ్యకాలంలో మున్సిపాలిటీలో కలపడం జరిగింది.మున్సిపాలిటీలో కలిసి 11వార్డుగా ఏర్పడినప్పుటికి నాయకులు వస్తున్నారే తప్ప అభివృద్ధి శూన్యమన్నారు.ఈ కార్యక్రమంలో మంద నాగేంద్రబాబు,దేవపంగు జగన్,గుంజలూరి నాగేంద్రబాబు,నెమ్మది నాగరాజు, గుంజలూరి నాగేష్,సూరపల్లి శంబయ్య,చింతా ధనుమూర్తి, కోటేశ్వరరావు, సత్యబాబు,11వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికీ చేరేలా పోలీస్ స్ట్రైకింగ్ ఫోర్స్

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో ప్రతి గ్రామానికి పోలీసు స్ట్రైకింగ్ ఫోర్స్ అత్యంత వేగంగా చేరేలా ప్రణాళిక చేశామని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్నందున అత్యంత ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. జిల్లాలో పోలీసు సిబ్బంది కేటాయింపులు పక్కాగా చూసుకోవాలని నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారులను, సర్కిల్ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. ప్రతి మార్గంలో స్థానికంగా అవగాహన కలిగిన పోలీసు అధికారిని రూట్ గైడ్గా ఉంచాలని, కేంద్ర బలగాలను కచ్చితమైన నిర్దేశాలు చూపాలన్నారు. సిబ్బందిపై ఒత్తిడి లేకుండా కేటాయింపు ఉండాలని సూచించారు.అలాగే రూట్ మొబైల్ టీమ్ కు అనుబంధంగా వేగంగా స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పని చేయాలని తెలిపారు. జిల్లాకు పెద్ద మొత్తంలో కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్ర పోలీసులు వస్తున్నారని చెప్పారు. ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ నిర్విరామంగా పని చేయాలని సమయాన్ని సర్దుబాటు చేసుకోవాలని కోరారు. పోలింగ్ బూత్ వద్ద నిర్వహించాల్సిన విధులు, ఈవీఎంలు తీసుకురావడం, తీసుకెళ్లడం అత్యంత ప్రధానమైనవన్నారు.ఎలక్షన్ సెల్ ఎప్పటికప్పుడు ప్రక్రియను నమోదు చేయాలని, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది స్థానికఇంటలిజెన్స్ను సేకరించాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ మహేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, అశోక్, శివ శంకర్, బ్రహ్మమురారి, రామలింగా రెడ్డి, వీరరాఘవులు, రామకృష్ణారెడ్డి, రాము, రవి కుమార్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఆర్మ్డ్ రిజర్వ్ ఆర్ఐ నారాయణ రాజు, కమ్యునికేషన్ ఎస్సై రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకు అదనపు బ్యాలెట్ యూనిట్లు

- **కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఈసీఎల్ నుండి మరో 570 అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోదాంలో బీయూలను పరిశీలించి మాట్లాడారు.హైదరాబాద్ ఈసీఎల్ నుండి కంటైనర్లో 57 ఐరన్ బాక్సలలో 570 బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని తెలిపారు. గోదాంలో పోటీ అభ్యర్థులు, పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంలో భద్రపరిచామని తెలిఆపరు.తదుపరి చర్యలకై త్వరలో ఎఫ్ఎల్సీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకట్రెడ్డి, ఆర్డీఓ వీరబ్రహ్మాచారి,



డీఎం రాంపతినాయక్, ఏఓ సుదర్శన్రెడ్డి, ఎన్నికల విభాగం సిబ్బంది, తహసీల్దార్లు పాల్గొన్నారు.



మల్లికార్జున ఖర్గేతో రమేశ్రెడ్డి భేటి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం హైదరాబాద్కు వచ్చిన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్రెడ్డి భేటి అయ్యారు.శుక్రవారం హైదరాబాద్లో జరిగిన సమావేశంలో టీపీసీసీ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ రావు థాక్రే,టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి, కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్కలతో రమేశ్రెడ్డి పాల్గొన్నారు.రాష్ట్ర నాయకత్వం, అధిష్టాన వర్గం సూచనలను గౌరవించి అభ్యర్థిత్వాన్ని ఉపసం హరించుకున్న రమేశ్రెడ్డిని ఖర్గే అభినందించారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రతిష్ట కోసం రమేశ్రెడ్డి చేసిన కృషికి, త్యాగానికి భవిష్యత్లో పార్టీ తగిన గుర్తింపునిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి ఎంపీ కెప్టెన్ ఉత్తమ్కుమార్రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి,శాసనసభ పక్ష నాయకుడు భట్టి విక్రమార్క, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు ప్రస్తుత సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పటేల్ రమేశ్రెడ్డికి తనతో పాటు రాహుల్గాంధీ భరోసాగా నిలుస్తామని హామీఇచ్చారు. అధిష్ఠానం సూచనల మేరకు క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ సైనికుడిగా పని చేస్తానని రమేష్రెడ్డి నాయకులకు తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి కార్యక్రమాలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది అని దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చింతపల్లి మండలం గోడుకొండ్ల, పోలేపల్లి రాంనగర్,బొటిమీది తండా,పాలెం తండా, మాదనపురం, గొల్లపల్లి, ఉమ్మాపురం, రొట్టిగడ్డ తండా, తక్కళ్ళపల్లి, చాకలి శేరిపల్లి, ప్రశాంతపూరి తండా, కుర్మేడ్ గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలవేళ అభివృద్ధిని సైతం అవహేళన చేస్తూ ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్న ప్రతిపక్ష పార్టీలు అని ఆయన అన్నారు.కాంగ్రెస్,బిజెపి పాలిత ప్రభుత్వాలు ఏం అభివృద్ధి చేశాయి ప్రజలకు చెప్పలేని స్థితిలో ఇక్కడి నాయకులు ఉన్నారు అని ఆయన అన్నారు.కేసీఆర్ గారి పాలనే తెలంగాణ రాష్ట్రానికి రక్షణ అని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు వాడల్లో తిరగకుండా చెయ్యాలి అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలు కేసీఆర్ గారి పాలనను బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేవరకొండ నియోజకవర్గంలో మళ్ళీ భారీ మెజారిటీతో గులాబీ జెండా ను ఎగురవేయబోతున్నాం అని ఆయన తెలిపారు.అవగాహనతో ఆలోచించి నిర్ణయం తీసుకుని ఓటు వేయండి అని ఆయన తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ వాళ్ళ మాయ మాటలు నమ్మి మోసపోకండి అని ఆయన పిలుపునిచ్చారు.నవంబర్ 30వ తేదీన జరగనున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు.నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడానే అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,వాడిత్య రమేష్ నాయక్,నేనావత్ కిషన్ నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి,జడ్పీటీసీ కంకణాల ప్రవీణావెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు,మార్కెట్ వైస్ చైర్మన్ గోపిడి క్రిష్ట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి సమక్షంలో కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో కాంగ్రెస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి యాదయ్య, సీనియర్ నాయకులు కంచర్ల మధుసూదన్ రెడ్డి, మల్లం లక్ష్మయ్య, ఉక్కుర్తి శ్రీను, తోపాటు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసల అన్న మేరి శౌరి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కలుకూరి రాములు, కొలుపుల అమరేందర్, ముద్దసాని కిరణ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బేడ బుడగజంగాలు బీఆర్ఎస్కు మద్దతు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర బెడ బుడగ జంగాలు బి ఆర్ ఎస్ పార్టీకి అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి కి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు శుక్రవారం భువనగిరిలో బేడ బుడగ జంగాల ఆత్మీయ సమ్మేళన జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బేడ బుడగ జంగాల కులానికి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము వెనుకబడిన తరగతులకు అత్యంత వెనుకబడిన తరగతులను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని పథకాలు వారికి అందుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బుడగ జంగాల కులానికి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి, వలిగొండ మాజీ జెడ్పిటిసి రాములు, నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో జామియా మజీద్ ప్రార్థనల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలతో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎజాజ్ మాజీ ఎంపీటీసీ ఎండీ జేనుద్దీన్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.గౌస్, ఎండి. షబు, మాథిన్, గోరేమియా, రసూల్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : JULAKANTI RANGA REDDY, **CPI(M) OFFICE, SEETHARAMPURAM, MIRYALAGUDEM, NALGONDA DISTRICT - 508207**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **MIRYALAGUDEM - 88**

I, JULAKANTI RANGAREDDY **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Judicial First Class Magistrate at Nidamanoor, Nalgonda District	76/2017 (CC No.37/2019)	Pending	143, 188, 341, r/w149 IPC – PS:(Vijayapiri (T)

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
JULAKANTI RANGA REDDY

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : DONURI NARSIREDDY, **DODDI KOMARAIAH BHAVAN, NEAR SYVGASG STATUEM NALGONDA TOWN AND DISTRICT - 508001**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **MUNUGODE - 93**

I, DONURI NARSIREDDY **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Medchal Court	566/2023	Pending	498-A IPC and Sec 3&4 DP act - PS: Pet Baseerabad, Cyberabad

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
DONURI NARSIREDDY

కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కుమారుడు శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో 8వ వార్డులోని సీతానగర్ రాజేంద్రనగర్ జంఖానగూడ జమలియబదర్గా రాంనగర్ స్లమ్‌లో 24వ వార్డులో చాపల మార్కెట్‌చౌక్ మజిద్ గంగపుత్రసంఘం, దోభివాడ పెద్దముదిరాజవాడ సామలవాడ బాహార్ పెట్ చావుసుగల్లి గడ్డమీదివరకు 10 వార్డుల్లో బద్రున్నిసా మజిద్,హౌసింగ్ బోర్డు కాలనిలో మైనార్టీలను కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈసందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ కంచుకోటలో అత్యధిక ఓట్లు సాధిస్తాం బిఆర్ఎస్, బీజేపీలను ఓడిస్తాం కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ రెడ్డిని గెలిపిస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుర్గుల రగుబాబు ,గ్యాస్ చిన్న ,కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి హౌసింగ్ వార్డ్ అధ్యక్షులు ఎం డి అమానత్ మాజీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ తాడూరి నర్సింహా రత్న రాజశేఖర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలవాలని పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎస్. లింగోటం గ్రామంలో శ్రీ ఓంకార స్వామి దేవాలయంలో చౌటుప్పల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేవెల్లి శివకృష్ణ,ఉప సర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్,కుర్నాల వెంకటేశం, చేవెల్లి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

'నామినేషన్ ఉపసంహరణ బాధాకరం'

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నామినేషన్ ఉపసంహరణ విషయములో మునుగోడు నియోజక వర్గ ఓటర్లకు డీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మునుగోడు పరిశీలకులు ఐతరాజు అబ్బాయేందర్ క్షమాపణ కోరారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధిపత్య పార్టీలు బహుజన వాదాన్ని అనగదొక్కే ప్రయత్నంలో భాగంగానే అభ్యర్థి ఆందోజు శంకరాచారి భయపడ్డడా లేక ఆపార్టీలు ఇచ్చే తాయిలాలకు లోంగి మునుగోడు భరిలో నుండి తప్పుకున్నాడ అనే విషయం తెలియాల్సి వుందన్నారు. కాన్సిరామ్ ఆశయ సాధనలో ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన రాజ్యాధికారమే లక్ష్యం గా ముందుకు వెళుతున్న సమయంలో ఆధిపత్య పార్టీల కుట్రలో మునుగోడు అభ్యర్థి శంకరాచారి తప్పుకోవడం బాధాకరంగా పార్టీ పరిగణిస్తుందన్నారు. ఇంకా నిజ నిజాలు తెలియాల్సి వున్నందున బీఎస్పి కార్యకర్తలు సంయమనం పాటించాలని కోరారు.

విద్యార్థినికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి

నవతెలంగాణ-రాజాపేట

సాంఘిక శాస్త్ర టీచర్స్ ఫోరం-గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో రాజపేట మండలం బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నల్ల శ్రావణి ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపిక అయింది . జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన నల్ల శ్రావణిని ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ సర్పంచ్ పంబ కరుణాకర్ , ఎంపీటీసీ లేగల శ్రీలత ఎస్ ఎం సి చైర్మన్ నీల రమేష్, గ్రామ పెద్దలు బోగ హరినాధ్ తదితరులు అభినందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెన్నెమల్ల రాములు తెలియజేశారు.

రామలింగేశ్వర స్వామీ ఆలయంలో పూజలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ప్రొద్దటూరులో గల శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం రుద్రాభిషేకం, రుద్రహోమం, మృత్యుంజయ హోమాలు వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి,ధర్మకర్తలు పగడాల అశోక్ , బొల్లంపల్లి ఇంద్రసేన్ రెడ్డి, డా॥పవన్, వెంకటరత్నం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోమటిరెడ్డితోనే నల్లగొండ అభివృద్ధి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపిస్తే నల్గొండ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కోమటిరెడ్డి సబిత వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి శుక్రవారం నల్లగొండ పట్టణంలోని 10వ వార్డు నీలగిరి కాలనీ, కనకదుర్గ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేద ప్రజల మనిషిని అన్నారు. ప్రజలు ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు ఆంగోతు ప్రదీప్ నాయక్, కౌన్సిలర్లు బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, గుమ్మల జానకి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ,అబ్బగోని కవిత, కేసాని కవిత, వంగాల సుమతి, ఎగ్గడి సుజాత, మాధవి, నాగమణి రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చండూరు

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 1వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ కౌన్సిలర్ కోడి వెంకన్న బీఆర్ఎస్ అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి కుసుకుంటున్న ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మూగుదాల దశరథ రాంగోపాల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులకు పట్టం కట్టండి

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **MATTIPALLY SAIDULU,** MALLU VENKATA NARSIMHA REDDY BHAVAN, CPI(M) OFFICE SURYAPET, NEAR NALLABAVI, KUMMARIBAJAR, SURYAPET

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **KODAD - 90**

I, MATTIPALLY SAIDULU **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	MEGISTRATE COURT SURYAPET	251/2019 (1352/2019)	Pending	143,341,188 IPC, PS: SURYAPET
2	MEGISTRATE COURT SURYAPET	96/2023	Pending	143, 353, 341, 506 r/w 149 IPC- PS: MOTHE

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
MATTIPALLY SAIDULU

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : MUDIREDDY SUDHAKER REDDY, **DODDI KOMARAIAH BHAVAN, NEAR SYVGASG STATUEM NALGONDA TOWN AND DISTRICT - 508001**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **NALGONDA -92**

I, MUDIREDDY SUDHAKER REDDY **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A)PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Judicial First Class Magistrate at Nidamanoor, Nalgonda District	76/2017 (case in PT vide CC No.37/2019)	Trail	143, 188, 341, r/w149 IPC - PS:(Vijayapiri -T) Formed into unlawful assembly
2	Nalgonda Magistrate Court	273/2019 (CC No.2267/2019)	Pending	143, 341, R/w 149 IPC - PS Nalgonda-II Town

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
MUDIREDDY SUDHAKER REDDY

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి**

నవతెలంగాణ-మోతె

అవకాశవాద పార్టీలకు కాకుండా ప్రశ్నించే గొంతులకు పట్టం కట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ ఎస్సీ కమ్యూనిటీహాల్ దగ్గర ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ మాట్లాడారు.సీపీఐ(ఎం)కు ఓటేస్తే ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయన్నారు.ప్రజలు అవకాశవాద బూర్జువా పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు సామాజిక న్యాయం కోసం పాటుపడేది సీపీఐ(ఎం)మాత్రమేనన్నారు.డబ్బులు సంపాదించుకొని ఆ డబ్బులను ఏం చేయాలో అర్థం కాక ఓట్లు కొనుగోలు చేసే వారిని ఓడించాలని పిలుపు నిచ్చారు.ఈ రాష్ట్రాన్ని దేశాన్ని రక్షించుకోవాలంటే బీఆర్‌ఎస్, కాంగ్రెస్,బీజేపీ, జనసేన పార్టీలను చట్టసభలోకి ఓటు అనే ఆయుధంతో అడు కోవాలన్నారు.అత్యధిక ఓట్లు సాధించి సీపీఐ(ఎం) బలాన్ని రుజువు చేసుకోవాలని కోరారు.సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లిసైదులు మాట్లాడుతూ కమ్యూనిస్టులు చట్టసభలో లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందఅన్నరు. కోదాడ అభ్యర్థిని అయిన నన్ను చట్టసభలోకి పంపాలని ఓటర్లను కోరారు.శాసనసభలో ఒక కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే ఉన్నా రూపురేఖలు మారుతాయన్నారు.శాసనసభ ఒక ప్రజావేదిక కాకుండా ఒక బూత్‌ల వేదికగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజలు ప్రజా ఉద్యమాల కోసం పనిచేసి వారిని గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు,మేదరమెట్ల వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి, కందాల శంకర్‌రెడ్డి,ఎలుగూరి గోవింద్, బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగడుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,జిల్లాపల్లి నర్సింహారావు, పులుసు సత్యం, ఎస్‌కె.సైదా, హుస్సేన్, అనంతగిరి మండల కార్యదర్శి ఆర్.సూర్యనారాయణ, మండల కార్యదర్శి మల్యాల గోపాల్‌రెడ్డి ,నాయకులు కాంపాటి శ్రీను, జలకంఠ విజయలక్ష్మీ కొండ భాస్కర్, పి.సుదర్శన్, రామ కృష్ణారెడ్డి, జి.ఏసు, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, చర్లపల్లి మల్లయ్య ,సోమగాని మల్లయ్య, నాగం మల్లయ్య, వెలుగుమధు, చేగువేరా పాల్గొన్నారు.



ప్రజల మనిషి రంగన్నను గెలిపించాలి

నవతెలంగాణ-వేములపల్లి

మిర్యాలగూడ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రజల మనిషి రంగన్నను గెలిపించాలని వైస్ ఎంపీపీ పాధురి గోవర్ధనశశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆమనగల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డబ్బు సంచులతో వచ్చే వాళ్ళని, దందాలు చేసే వాళ్ళని నమ్మొద్దని అన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించి పరిష్కరించే వరకు పోరాడే రంగన్నను గెలిపించాలన్నారు. లిఫ్టుల అభివృద్ధి, రైతు సమస్యలు, కార్మికుల సమస్యల పట్ల పోరాడిన వ్యక్తి రంగన్న అన్నారు. కమ్యూనిస్టులతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, పోలేబోయిన వరలక్ష్మి, చింతకుంట్ల రాములు, సంపత్, శ్రీనివాస్, రాధిక తదితరులు పాల్గొన్నారు.



గాదరి కిశోర్ వెంటే టీఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-నూతనకల్

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గాదరి కిశోర్‌కుమార్‌కే టీఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఆ సంఘం మండల అధ్యక్షుడు కన్నెగంటి ఎల్లయ్య అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దళితుల అభివృద్ధి సంక్షేమాలను విస్మరించాయన్నారు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాతే రాష్ట్రంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గాదరిని గెలిపించుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం ఆరవ వార్డు మాలిపురంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.మండల గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్, కౌన్సిలర్ కుదురుపాక రాములు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మూడోసారి గాదరిని గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు.అనంతరం బీఆర్ఎస్ మెనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు మోడెపు వీరయ్య, జంపాల వెంకన్న, పోతరాజు కృష్ణ, పోతరాజు పరశురాములు, మల్లేష్, మూల వెంకన్న, పరమేష్, సుధీర్, అమర్ తదితరులు పాల్గొన్నారు..



బీఆర్‌ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంటు చొక్కయ్యగౌడ్ బీఆర్ఎస్‌లో చేరారు.శుక్రవారం స్థానిక విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆయన మెడలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా చొక్కయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి రావడం అభివృద్ధి జరగడం చూసి మంత్రితో కలిసి పనిచేయాలని ఆసక్తితో ఆనందంతో బీఆర్ఎస్‌లో చేరినట్టుతెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్,జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు సవరల సత్యనారాయణ,బూర బాల సైదులుగౌడ్, జిల్లా నాయకులు బైరు వెంకన్న, 9వ వార్డు నాయకులు గుండగాని నాగభూషణం, మద్దూరికుమార్,నీలాల లక్ష్మయ్య విద్యాసాగర్,ఈదుల లక్ష్మయ్య,బొడ్డు దుర్గయ్య,దొంతుల ఉపేందర్,పందిరి సైదులు, మచ్చ రాము,బలెంల సాయికుమార్, కంకణాల సందీప్,షేక్ నయీమ్ వెలుపుల క్రాంతికుమార్, అనుములపూరి రమేష్, మైనంపాటి అరుణ, నర్సింగ్ నాగమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దేశానికే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్‌ని గెలిపించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-వేములపల్లి

తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన కేసీఆర్‌ని గెలిపించాలని, దీనికోసం ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వెయ్యాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మొలక పట్నం సల్కునూరు, మంగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దళిత బంధు, బీసీ బందు, రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణని అగ్రస్థానంలో నిలిపిందన్నారు. 24 గంటల ఉచితవిద్యుత్తు రైతుల వ్యవసాయానికి అందించి రైతుల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు, ఆసరా పెన్షన్ నగదును పెంచుతామన్నారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఇరుగుమంగమ్మ వెంకటయ్య, మాజీ ఎంపీపీ నామిరెడ్డి రవీనా, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, కృపాకర్ రావు, ఎంపీటీసీ శ్రీరామ్ రెడ్డి, సర్పంచి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, రాజు ,సైదులు, జానకి రాములు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

19న చౌటుప్పల్‌లో రోడ్ షోను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి గెలుపు కోసం ఈ నెల 19న చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించనున్న రోడ్ షోను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు షోకు సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ పెనుపల్లి మధు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాలన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టులకు ప్రాతినిథ్యం కల్పిస్తే పేద ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రూపకల్పన చేస్తారని తెలిపారు. అవకాశవాద పార్టీలను ఓడించి, ప్రజల పక్షాన నిలబడే దోనూరి నర్సిరెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండలకార్యదర్శి గంగదేవి సైదులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, మండలకమిటీ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, పల్లె మధుకృష్ణ, జక్కడి రాంరెడ్డి, చీరిక అలివేలు, బోయ యాదయ్య, గ్రామశాఖ కార్యదర్శులు బోదాసు వెంకటేశం, అంతటి అశోక్, రత్నం శ్రీకాంత్, బద్దం అంజయ్య, ఆదిమూలం నందీశ్వర్, గోవర్ధన్, సంజీవ, బాలరాజు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటా

- మసీదుల వద్ద జూలకంటి ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిరంతరం ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని కరీం మజీద్ పెద్ద మసీద్, చిన్న మసీద్, షాబునగర్ మసీదుల వద్ద ముస్లింలను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ముస్లింల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశానన్నారు. ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పట్టణంలో షాది ఖానా ఏర్పాటు చేశారని నిర్మించానని చెప్పారు. కబరస్తాన్ కోసం మండలంలోని అవంతిపురం వద్ద 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇప్పిచ్చినట్టు తెలిపారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బి కార్ మల్లేష్, నాయకులు రావి నాయక్, డా. మల్లు గౌతమ్ రెడ్డి, ఎండి అంజాద్, వదూద్, ఆఫన్ అలీ, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

- కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల నివసించే తండాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చౌక్ల తండా, పెద్దపలుగు తండా, బోడ్క తండా లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించినారు. సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి గిరిజనుల ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించారు. చెయ్యిగుర్తుకు ఓటేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి రాగానే ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను మొట్టమొదటిసారిగా అమలు చేస్తుందని తెలిపారు. అనంతరం పెద్ద పలుకు తండా నుండి వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అలాగే జంపల్లి గ్రామ బీఆర్ఎస్ ఎంపీటీసీ మూడవ వాణి వీరు నాయక్ తన అనుచరుగనంతో కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అనిల్ కుమార్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మండల అధ్యక్షుడు సురగని సత్తిరెడ్డి పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా విభాగం అనుబంధ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టోల్ ప్లాజా దగ్గర గంజాయి స్వాధీనం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గూడూరు టోల్ ప్లాజా దగ్గర 150 కిలోల గంజాయి వాహనంలో రవాణా అవుతుండగా పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. 58 ప్యాకెట్లలో సుమారు 34 లక్షల ఖరీదు చేసే గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఉదయం 11 గంటలకు ఎస్ఓటి భువనగిరి బీబీనగర్ పోలీసులు లకు వచ్చిన సమాచారం మేరకు నిఘా పెట్టి వాహనాన్ని పట్టుకొని సీజ్ చేయడంతో పాటు అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులను పట్టుకున్నారు. వాహనం నెంబర్ మహారాష్ట్రదిగా ఉన్నప్పటికీ అది ఫేక్ నెంబర్ అని గుర్తించారు. ఈ సందర్భంగా డీసీపీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ అక్రమ రవాణాపై జాతీయ రహదారులు వరంగల్ విజయవాడ పై ఇతర రవాణా సదుపాయాలు ఉన్న రహదారులపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. పోలీసులు గంజాయిని పట్టుకోవడం అభినందనీయం అన్నారు. గంజాయి నిలువ చేయడం, రవాణా చేయడం ,తెలిసినా చెప్పకపోవడం నేరమైనని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి

- కాంగ్రెస్,బీఆర్ఎస్‌లనునమ్మకంటి
- సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లులక్ష్మీ

నవతెలంగాణ-మేళ్లచెర్వు/చింతలపాలెం



పేదల హక్కుల కొరకు పోరాటం చేసే ఎర్రజెండాను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మీ కోరారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా ఉమ్మడి మేళ్లచెర్వు మండలంలోని కందిబండ, హేమ్లానాయక్ తండా, కప్పలకుంటతండా, రామాపురం, యతిరాజపురం తండా, దొండపాడు, రేవూరు, వేపలమాదారం, మెళ్ళచెర్వు గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించి మాట్లాడారు.నిత్యం పేదల తరపున పోరాటం చేసేది ఎర్రజెండామాత్రమేనన్నారు.అలాటి గొంతు అసెంబ్లీలో ఉండాలన్నారు.నిరంతరం పేదల వెంట ఉంటూ ఇంటి జాగా కోసం మండలంలో ఎన్నో పోరాటాలు చేశామన్నారు.కేసీఆర్ హామీలు నీటిమూటలన్నారు.చేనేత, కల్లుగీత కార్మికులు, యాదవుల కోసం పోరాటం చేస్తామన్నారు.రైతురుణమాఫీ చేయలేదన్నారు.బీఆర్ఎస్ మాటల ప్రభుత్వమని..చేతల ప్రభుత్వం కాదన్నారు.మండలంలోని సిమెంట్‌ఫ్యాక్టరీల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తానన్నారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయాలని పోరాడింది సీపీఐ(ఎం)మాత్రమేనన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.తాను ఈ ప్రాంత ప్రజల సమస్యల పట్ల నిరంతరం పోరాడ్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సైదులు,డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేశ్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వట్టెపు సైదులు,పల్లె వెంకట్‌రెడ్డి, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, కౌన్సిలర్లు ఇందిరాలత్రివేణి, బాలాజీ, పాలెల్లి వెంకన్న, అన్నపరెడ్డి సీతారాంరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్లనవీన్, బావా ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలాపురం గ్రామ ఉపసర్పంచ్, మండలంలోని నోముల గ్రామానికి చెందిన 100 మంది కుటుంబాలు, చందంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు, కేతేపల్లి మండలం తాళ్లకుంట, చిట్యాల మండలం సుంకినపల్లి గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అసంతృత్తో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మొదట ఉపాధ్యాయులే పాఠం నేర్చుకోవాలి

విద్యా శాఖ స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు శేషు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. కరుణాకర్ రెడ్డి నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా రాష్ట్ర విద్యా శాఖ నుండి స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం అబ్జర్వర్‌గా విచ్చేసిన సందర్భంగా విద్యార్థులకు ఏ విధంగా రాయడం, చదవడం, వినడం అనే విషయాలన్నీ వివరణ ఇస్తూ... ప్రతి విషయాన్ని ప్రతి విద్యార్థి అర్థవంతంగా చదివేలా కృషి చేయాలనివారు ఉపాధ్యాయులకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహా, ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, సిఆర్‌పిలు జాన్, ప్రవళిక మరియు అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ(ఎం) అభ్యర్థి చిన్న వెంకులు పర్యటన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ఎన్నికల ప్రచారం నవంబర్ 19 ఆదివారం చిట్యాల మండల కేంద్రంలో అన్ని వార్డులలో ఇంటింటి ప్రచారం ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రూరల్ మండల పార్టీ కార్యదర్శి అరూరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు వివిధ ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

చిరుమర్తి తనయుడి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని నాలుగో వార్డులో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య తనయుడు, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ ప్రచారం నిర్వహించారు. అతని వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, మైనార్టీ నాయకుడు ఎండి షకూర్, వార్డు కమిటీ సభ్యులు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.

మంగళపల్లిలో సీపీఐ(ఎం) ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు కొప్పుల అంజయ్య, శాఖ కార్యదర్శి మర్రి బక్కయ్య, దోరేపల్లి ఎల్లయ్య, లక్ష్మణరావు, బోస్కా ఏసు, కందికంటి ఎల్లయ్య, దోరేపల్లి వెంకటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి సీపీఐ(ఎం) కృషి చేస్తుందని ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొండా వెంకన్న, బొల్లు రవీందర్ అన్నారు. శుక్రవారం జీకే అన్నారం ఐకేపీ సెంటర్లు రైతులను రైతు కూలీలను కలిసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నల్లగొండ నియోజకవర్గంలో ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించడం ద్వారా అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం తో పాటు రెండు పడక గదుల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయిస్తారని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు గోపిడి నారాయణరెడ్డి, బొంగురాల నరసింహ, వెంకట్ రెడ్డి, సైదులు, నల్పరాజు సైదులు, లక్ష్మమ్మ అశోక్, అంజయ్య, అండాలు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-మిర్యాలగూడ



రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. పట్టణంలోని ముత్తి కుంటకు చెందిన ఎస్ కె రవూఫ్ (30) కూరగాయ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తాగుడుకు బానిసైనా తను శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో రైల్వే స్టేషన్ దగ్గర ఫలక్నామ ఎక్స్ప్రెస్ రైలు కింద పడ్డాడు. అది గమనించిన రైల్వే డ్రైవర్ అప్రమత్తమై రైలును నిలిపివేశారు. అప్పటికే రావూఫ్ కు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు అతనిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అప్పటికే 15 నిమిషాలు ఆలస్యమైనా రైలును పంపించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రగతి పథంలో గ్రామీణ ప్రాంతాలు

ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని జేత్యాతండా, సామ్యతండా, పచ్చారిగడ్డ, ఆదర్శనగర్, దొండవారిగూడెం, తక్కెళ్లపాడుతండా, కోడిబండతండా, దుబ్బతండా తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేను కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ ఫథకాలు ప్రతి ఇంటికి చేరాయని, వారంతా ఆలోచించి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని కోరారు. మిర్యాలగూడ మండంలోని గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి వందలాది కోట్లను విడుదల చేసి ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అనునిత్యం పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి ఆశీర్వదించాలని, అందుకోసం ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు నాయకులు మట్టపల్లి సైదులుయాదవ్, వెలికెట్టి రామకృష్ణ, పాశం నర్సింహారెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, సర్పంచ్‌లు ఎలకాని సుజాతరమణ, గజ్జెల జయమ్మ, సైదమ్మ, మాంజ్యా, భిక్షంగార్, నాయకులు అమరావతి సైదులు, పాశం హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి: చిరుమర్తి



నవతెలంగాణ-చిట్యాల టౌన్

ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి నకిరికల్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి, చిరుమర్తి లింగయ్య చిట్యాల మండలంలోని వెంబాయి, తాళ్ల వెల్లంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలుగా నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజలు తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించగలరని వారి సహకారంతోటి నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్, జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరి స్థానిక నాయకులు రుద్రవరం బిక్షపతి మాజీ జెడ్పిటిసి శేపూరి రవీందర్ ,జనగాం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బొర్రారెడ్డి చేరిక..

చిట్యాల పట్టణానికి చెందిన బాల నరసింహ దేవాలయ చైర్మన్ కాకురాలపు బొర్రారెడ్డి బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో కాకురాల బొర్రారెడ్డి తిరిగి బి ఆర్ఎస్ పార్టీలోకి చేరారు ఆయనకు చిరుమర్తి లింగయ్య ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య ,శేపూరి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, జిట్టా బొందయ్య ఉన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, చేనేత, గీత కార్మికులకు అందించే ఆసరా పింఛన్లను నేటి నుండి ఈనెల 23వ తేదీ వరకు పంపిణీ చేస్తున్నట్లు డిఆర్డిఓ పిడి. కాళిందిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూచించిన తేదీల్లోగా పింఛన్దారులు సంబంధిత తపాల శాఖ ద్వారా పింఛన్లను పొందాలని తెలిపారు.

బీఆర్ఎస్‌కు బీఎస్పీ మద్దతు

నవతెలంగాణ-చండూరు

మునుగోడులో బీఆర్ ఎస్ పార్టీకి బీఎస్‌పీ మద్దతు ఇస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెండెం ధనంజయ్య నేత తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలిచినపుడే మునుగోడుకు అభివృద్ధి పరిచయం అయిందన్నారు. రాజగోపాల్ రెడ్డి ప్రలోభాలకు లొంగి ఓట్లను తారుమారు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. మునుగోడు బీఎస్పీ అభ్యర్థి శంకరాచారి తీరును ఖండిస్తున్నాం అన్నారు. డబ్బులు ఎర చూపి కోనుగోలు చేయడం రాజగోపాల్ రెడ్డి కీ ఓటమి భయం పట్టిందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎక్కడ బీఎస్పీ పార్టీ కి పడతాయన్న భయంతో కోట్ల రూపాయలతో అభ్యర్థి ని లోబరుచుకున్నారు అని విమర్శించారు. దళిత బహుజన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు లో చిత్తుగా ఓడిస్తాం అని తెలిపారు. రంగులు మార్చే రాజగోపాల్ రెడ్డికి ఎన్నికల్లో మునుగోడు ఓటర్లు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

నేడు మిర్యాలగూడలో విజయన్ రాఘవన్ పర్యటన

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎంపీ విజయన్ రాఘవన్ నేడు మిర్యాలగూడలో పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి గెలుపు కోరుతూ మిర్యాలగూడ పట్టణంతోపాటు మండలంలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఉదయం 8 గంటలకు పట్టణంలోని హౌసింగ్‌బోర్డ్‌లో సభలో పాల్గొని మాట్లాడుతారని ఆ తర్వాత మండలంలోని గూడూరులో లక్ష్మీపురం రుద్రారం గ్రామాలలో కార్నర్ మీటింగ్లో మాట్లాడతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మలేష్ తెలిపారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది

ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియోద్దీన్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే 0.8 శాతం ఆదాయంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియోద్దీన్ అన్నారు. కంచర్ల భూపాల్ రెడ్డి హయాంలో కరోనా సమయాన్ని మినహాయిస్తే మిగిలిన రెండుమూడు సంవత్సరాల్లోనే ఇంతలా అభివృద్ధి చెందిందంటే మరోదఫా ఎమ్మెల్యేగా గేలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకే మైనారిటీల మద్దతు బిఆర్ఎస్‌కు ఇస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీల అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్ లు మాట్లాడుతూ 2014 నుంచి బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీల మైత్రీ కొనసాగుతోందని, మరోసారి భూపాల్ రెడ్డిని గెలిపిస్తే మైనారిటీలు మరింత అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, డాక్టర్ సుహాన్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్'

నవతెలంగాణ-రామన్నపేట

ఉచిత కరెంట్ మొదట ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, ఉచిత విద్యుత్తు పేటెంట్ హక్కు కాంగ్రెస్ పార్టీదేనని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో శుక్రవారం నకిరేకల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే మేనిఫెస్టోను ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు, మాజీ సర్పంచ్ పున్న నరసింహ, తాటిపాముల శేఖర్, గంజి చక్రపాణి, పోచబోయిన పరమేష్, నకిరేకంటి స్వప్న రవీందర్, ఎడ్ల సురేందర్ రెడ్డి, పొచబోయిన నరసింహ, జంపాల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి లక్ష్మీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మీ శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం, హనుమాన్ నగర్, లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం, కొత్తపేట గ్రామాల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక అవకాశం కల్పించి, గెలిపించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ స్కీమ్‌లను ప్రజలకు వివరించారు. మహిళలకు బొట్టు పెట్టి చేతి గుర్తుకు ఓట్లు వేసి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్, బ్లాక్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సీపీఐ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజ, నాయకులు సుర్కంటి వెంకట్‌రెడ్డి, చింతల వెంకట్‌రెడ్డి, తొర్పునూరి ఈశ్వర్‌గౌడ్, సుర్కంటి చిన్నవెంకట్‌రెడ్డి, తొర్పునూరి రాందాసుగౌడ్, లింగస్వామి, బొమ్మిరెడ్డి సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దొనకొండ కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

చిరుమర్తిని గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు మాట్లాడుతూ లింగయ్య నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేదలకు దరిచేరుతున్నాయని పేర్కొన్నారు రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని అన్నారు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్య కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏకుల కవిత విజయ్, గ్రామశాఖ అధ్యక్షుడు నోముల తేజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ నాగేల్లి వెంకటయ్య, సీనియర్ నాయకులు నోముల పాండు, గుండగొని నాగరాజు, బొబ్బలి కిరణ్, కొండ బద్రి, దేశోజు అంజయ్య, కల్లెపల్లి యాదగిరి, భాగ్యరాజు, నాగయ్య, గోవర్ధన్, బెల్లి లక్ష్మయ్య, నోముల మధు, రామచంద్రు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన 50 మంది కార్యకర్తలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు రాజీనామా చేసి శుక్రవారం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన బిడ్డ జానయ్యయాదవ్‌ను గెలిపించడమే లక్ష్యంగా బీఎస్పీలో చేరామన్నారు.పార్టీలో చేరిన వారిలో ఆరాల అశోక్, నూకల వెంకన్న, నూకల వీరమల్లు, ఆరాల లింగయ్య, ఆరాల విష్ణువర్ధన్, నల్లబోతు అశోక్, నల్లబోతు అనిల్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఉన్నారు.

అదేవిధంగా మండలంలోని కాసరాబాద్ గ్రామానికి చెందిన మాజీప్రతినిధులు మాజీ సర్పంచ్ సంకరమది శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ పూజర్ల రామారావు, సంకరమద్ది కవితలతో పాటు 50 కుటుంబాల ప్రముఖులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు.వారికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో పోలగాని చిన్నగురువయ్య, రాచకొండ భిక్షం, మట్టపల్లి ఇస్తారి, మున్నా లింగయ్య రాచకొండ చంద్రయ్య, చిర్ర వెంకన్న, కొల్లు రవి తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, మాజీ ప్రజ ప్రతినిధులు సోమగాని లింగస్వామి, సాయిని నాగేశ్వరరావు, ముక్కామల సుమన్, బుడిగ మల్లేష్, కుంభం వెంకన్న, వల్లాల సైదులు,భిక్షునాయక్, శంకర్‌నాయక్, ఉప్పల శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, పోలగాని గణేష్, పోలగాని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమపాలన'

నవతెలంగాణ-తుంగతుర్తి

రాష్ట్రంలో ప్రజా సంక్షేమపాలన కావాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని గొట్టిపర్తి, రావులపల్లి,వెంపటి, దేవునిగుట్టతండా, బండ రామారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంనిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేసి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన ఆరుగ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామెల్ అత్యధిక మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య,మండల అధ్యక్షుడు గోవర్ధన్,నాయకులు కిషన్‌రావు, దీప్లానాయక్ పాల్గొన్నారు.

మందులసామేల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందులసామేల్‌ను అధికమెజార్టీతో గెలిపించాలని మండలంలోని మండలం మామిడాల, జలాలపురం, కోట్యానాయక్ తండా గ్రామాలలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎలిసోజు నరేష్ మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారంటీ పథకాలు మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెలా రూ.2500,రూ.500కే గ్యాస్‌సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు,ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బేడిద కరుణాకర్, కొమ్ము వెంకన్న,రామోజీనాయక్,ప్రేమ్‌ప్రసాద్ నాయకులుపేరాల వీరేష్, హఫీజ్,జానీ,ఉపేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దామోదర్‌రెడ్డి 50 వేల మెజారిటీతో గెలుపు ఖాయం

- రోడ్‌షోలో రాజగోపాల్‌రెడ్డి,వేముల వీరేశం
- 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యాభై వేల మెజారిటీతో గెలుపు ఖాయమని కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం పట్టణంలో నిర్వహించిన రోడ్‌షో లో వారు మాట్లాడారు.బీఆర్ఎస్ పదేండ్లపాలనలో అవినీతి మయంలో కూరుకు పోయిందన్నారు.ఇసుక మాఫియా, లాండ్ మాఫియా,మద్యం మాఫియా ఎక్కువైందని విమర్శించారు.1200 మంది ఆత్మబలి దానాల వలన రాష్ట్రం ఏర్పడిందని కానీ నీళ్లు, నిధులు, నియామకాలు,అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.తనను ఆశీర్వాదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆకాంక్షించారు.అనంతరం 15 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ బీఆర్ఎస్‌కు



రాజీనామా చేసి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వోత్తమ్‌రెడ్డి, కొప్పుల వేణారెడ్డి,చకిలం రాజేశ్వరరావు, పెద్దిరెడ్డి రాజా, పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్‌అలీ, శనగాని రాంబాబు గౌడ్,నేరేళ్ల మధు గౌడ్,టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి కె,ధర్మార్జున్, వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభంజనంలో గాదరి ఓడిపోవడం ఖాయం

నవతెలంగాణ-మద్దిరాల

కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిశోర్‌కుమార్ ఓడిపోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఎనికల సభలో ఆయన ప్రసంగించారు.మందుల సామేల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఐదు గంటలకు జరగాల్సిన ఎన్నికల ర్యాలీ రాత్రి తొమ్మిది గంటలకు జరిగింది.సాయంత్రం నుండే కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున మండలకేంద్రానికి తరలొచ్చాయి..మండల కేంద్రంలోని ప్రధాన కూడలి మొత్తం జనసంద్రంగా మారింది.కార్యకర్తలు వేల సంఖ్యలో రావడంతో శ్రేణుల్లో నూతన ఉత్సాహంతో డీజే చప్పుళ్ళు మధ్య డ్యాన్సులు చేసి గెలుపు గ్యారంటీగా చెప్పుకుంటున్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-నాగారం

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని నాగారం సీఐ శివశంకర్ అన్నారు. మండలంలోని డి.కొత్తపల్లి గ్రామంలో గురువారం రాత్రి ఎన్నికల నియమావళి పై ప్రజలకు రాజకీయ పార్టీల, నాయకులకు అవగాహన కల్పించి మాట్లాడారు. సామాజిక మాద్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా గాని రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు జరిగితే సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఆయన వెంట ఎస్సై ఎర్రసైదులు, సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.



కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్న ప్రజలు

నవతెలంగాణ- నాగారం

ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకురాలు శాంతకుమారి ఫిలిప్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలోవిఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీములను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్ రావు, పాశం విజయ, రెడ్డిమల్ల విజయ, తోట జయమ్మ, సుమతి, సుజాత, ఎలమకంటి సోమన్న, అంజయ్య, మదర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గాదరి కిశోర్ గెలుపు కోసం దర్గాలో పూజలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ గెలుపు కోసం శుక్రవారం అర్వపెల్లి హజరత్ ఖాజా నసిరోద్దీన్ బాబా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు మౌలాన ఆజాద్, షేక్ హుస్సేన్, షేక్ మౌలాన, పోలోజు మహేంద్ర చారి, వలి, యాకుబ్ పాషా, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

పోటీపడి మరీ కండువాలు మారుస్తున్న నేతలు

- మధ్యాహ్నం కాంగ్రెస్‌లో... సాయంత్రానికి మళ్ళీ బీఆర్ఎస్‌లో

నవతెలంగాణ-కోదాదరూరల్





ఎన్నికలవేళ... నేతల తీరుతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఈరోజు ఉన్న నేత రేపు ఏ పార్టీలోకి వెళుతున్నారు అర్థం కాని పరిస్థితి నెలకొంది నియోజకవర్గ వ్యాప్తంగా.... ఉదయం ఒక పార్టీలో ఉన్న నేత మరుసటి రోజే మరో పార్టీకి మారుతున్నారు. దీంతో అతని నమ్ముకున్న క్యాడర్ అయోమయానికి గురి అవ్వాల్సిన పరిస్థితి. ఇటువంటి సంఘటన అనంతగిరి మండలకేంద్రంలో చోటు చేసుకుంది. అనంతగిరి గ్రామ మాజీ సర్పంచ్ వేనపల్లి చిన్న వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడిగా ఉన్నారు. న్నికల ప్రచారంలో కూడా చురుకుగా పాల్గొం టున్నారు. కానీ శుక్రవారం మధ్యాహ్నం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు వేనేపల్లి చందర్రావు చిన్న వెంకటేశ్వర ఇంటికి వెళ్లి వారితో మాట్లాడి కాంగ్రెస్ కండువా కప్పారు. దీంతో ఆయన కాంగ్రెస్‌లోకి చేరారని మండల వ్యాప్తంగా విస్తృతమైన చర్చ కొనసాగింది. ఈ క్రమంలోనే సాయంత్రం లోపే మళ్లీ టిఆర్ఎస్ పార్టీలోకి తిరిగి చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీ మారేది లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్ గెలుపునకు కృషి చేస్తానని ప్రకటించారు. దీంతో మండల ప్రజలు ఒకింత అయోమయానికి గురయ్యారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు చిన్న వెంకటేశ్వరరావు అన్నయ్య కావడంతో ఆయన మాట కాదనలేక కాంగ్రెస్ కండువా కప్పుకోవాల్సి వచ్చిందని బీఆర్ఎస్ నేతలు పేర్కొంటున్నారు.

స్థానికుడు, ఉద్యమకారుడైన సామేల్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-నూతనకల్

స్థానికుడు ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడు మందులసామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి మాజి పార్లమెంటు సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందని కుటుంబ



పాలన అంతం కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. బిఆర్ఎస్ బిజెపిలో రెండు ఒకే పార్టీలని లిక్కర్ కేసులో బిజెపి పార్టీ కవితను అరెస్టు పోవడమే రెండు పార్టీలు ఒకటేనని దానికి నిదర్శనమని విమర్శించారు. స్థానికేతరుడు ఇసుక దందా చేసే వారిని తరిమి కొట్టాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, నకిరేకల ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ,మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి,ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆడోజు శ్రీకాంతాచారి, స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ ండ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పసునూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పసునూరు గ్రామంలోనీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహి ంచారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేసిన అభివృద్ధి పనులు,సంక్షేమపథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యులు పొదిల రమేశ్, సర్పంచ్ వేల్పుల సాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మలేపాక కృష్ణ, మండల నాయకులు కంచరి విజయ్, దొంతమళ్ల వెంకన్న, కనకం మల్లయ్య, వార్డుసభ్యులు చిత్తలూరి వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.